నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



బుధవారం 05-06-2024 పేజీలు :8 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 56 రూ॥ 6.00





# ఆంధ్రనాట "చంద్రోదయం"!

## బైబై జగన్ బాగా పనిచేసింది!

- సైకిల్ లెక్క సరిచేసింది!
- పవన్ ఫ్యాన్స్ ముందు ఫ్యాన్ గడగడలాడింది.
- పవన్ పంతం నెగ్గింది!
- చంద్రుడికి మళ్లీ పున్నమి వచ్చింది.
- అమరావతికి కళొచ్చింది.
- ఏపి. మళ్లీ పుంజుకోనుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయకుడు రాజకీయాలల్లో సంచలనం సృష్టించారు. తన సుదీర్ఘమైన రాజకీయ జీవితంలో కొత్త చరిత్రను తిరగరాశారు. సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఒక నాయకుడు తన జీవిత కాలంలో ఇన్ని ఎత్తు పల్లాలను చూసిన ఏకైక నాయకుడుగా చరిత్ర కెక్కారు. దేశ రాజకీయాల్లోనే నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా చేసిన ఏకైక నాయకుడుగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. పట్టుదలకు మారు పేరుగా నిలిచారు. భవిష్యత్తు తరాలకు ఆదర్శవంతమైన నేతగా తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు, విభజిత ఆంధ్రప్రదేశ్‌తోపాటు దేశ రాజకీయాల్లో కూడా అనేకసార్లు కీలకభూమిక పోషించిన చంద్రబాబు మరోసారి దేశ రాజకీయాలను మరోసారి ప్రభావితం చేయనున్నారు. ఒకనాడు వాజ్‌పాయ్ ప్రభుత్వానికి, అంతకుముందు యునైటెడ్ ఫ్రంట్ సమయంలో కేంద్రంలో కీలకభూమిక పోషించారు. ఒక రకంగా చెప్పాలంటే కేంద్ర రాజకీయాలను ఆయన శాసించారు. ఒక దశలో ఆయనను ప్రధానమంత్రిగా దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ప్రతిపాదించినా, తెలుగు ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని చెప్పిన ఏకైక నాయకుడు చంద్రబాబు. నిజానికి ఆయన స్థానంలో ఏ నాయకుడు వున్నా ప్రధాని కావాలని కోరుకునేవారు. రాజకీయాలు చేసేవారు. కాని ఆయన తాను తెలుగు ప్రజలకు సేవ చేయడంలోనే తనకు తృప్తి వుందని చెప్పి, కేంద్ర రాజకీయాలను ప్రభావితం చేశారు. ఎన్డీయే చైర్మన్‌గా ఆయన బిజేపిని కూడా తన కనుసన్నల్లో శాసించారు. కాకపోతే మోడీ వచ్చిన తర్వాత జాతీయ రాజకీయాల్లో చంద్రబాబు ప్రభ కొంచెం తగ్గింది. ఆయన ఎన్డీయే చైర్మన్ పదవినుంచి తప్పుకునేలా చేసింది. ఇలా ఆయన అనేక ఎత్తుపల్లాలు చూశారు. అయినా ఆయన ఏనాడు దిగాలు చెందలేదు. దిగులు పడలేదు. తెలుగు ప్రజల కోసం ఆయన అనేకం ఎదుర్కొన్నారు. ఒకప్పుడు వైఎస్ చేత పడరాని మాటలు పడ్డారు. వైఎస్ అయినా ప్రజల కోసం ఆయన నిలబడ్డారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబునే కోరుకున్నారు. కాకపోతే 2019 ఎన్నికల్లో జగన్ ఒక్క ఛాన్స్...ఒక్క ఛాన్స్ ప్లీజ్ అంటూ జనాన్ని అర్థించుకోవడంతో వైసిపిని ఎన్నుకున్నారు. కాని జగన్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. ఎంతసేపు చంద్రబాబును సాధించాలనే రాజకీయాలు మాత్రమే చేశారు. చివరికి చంద్రబాబును జైలు పాలు చేశారు. అది ఆంధ్రప్రదేశ్ ప్రజలను సైతం కలిచివేసింది.

### మళ్లీ ముఖ్యమంత్రిగానే అసెంబ్లీలో అడుగుపెడతా! అని శఫథం చేసిన నాయకులు ఇద్దరు తెలుగుదేశం పార్టీకి చెందిన అధినేతలే కావడం విశేషం.

ఒకప్పుడు 1989లో ఓటమి పాలైన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్టీఆర్‌ను పదేపదే కార్నర్ చేస్తూ వచ్చేది. నిండు సభలో అవమానిస్తూ వచ్చేది. దాంతో కాంగ్రెస్ అంతు చూస్తానని శపథం చేసి, మళ్లీ ముఖ్యమంత్రిగానే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశాడు. నెరవేర్చుకున్నాడు. ఇప్పుడు సరిగ్గా చంద్రబాబు కూడా అదే చేశాడు. అసెంబ్లీ సాక్షిగా జగన్ పదే పదే చంద్రబాబును అడ్డుకుంటూ, అవమానిస్తూ వుండడంతో విసుగు చెందిన చంద్రబాబు, మళ్లీ ముఖ్యమంత్రిగానే అసెంబ్లీలో అడుగు పెడతానని ప్రతిజ్ఞ చేశాడు. అనంతరం ప్రజల్లోకి వెళ్లాడు. ఇదే సమయంలో లోకేష్ పాదయాత్ర చేపట్టాడు. తెలుగుదేశంపార్టీకి విశేషమైన ఆదరణ లభిస్తుండడం చూసి, చంద్రబాబును మానసికంగా దెబ్బకొట్టాలన్న లక్ష్యంతో జగన్ జైలుకు పంపించాడు. ఇదిలా వుంటే చంద్రబాబు మీద వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ వల్లభనేని వంశీ లాంటి వారు చేసిన కామెంట్లు అతి జుగుప్సాకరంగా ప్రజలు పరిగణించారు. ఇక అంబటి రాంబాబు లాంటి వారు ఎప్పుడూ చేసే విపరీత వ్యాఖ్యలు కూడా చంద్రబాబును ఎందుకు వద్దనుకున్నామా? అన్నంతగా ప్రజలను ఆలోచింపజేశాయి. ఇక కొడాలి నాని లాంటి వారు నిత్యం చంద్రబాబు మీద చేసిన వ్యాఖ్యలు వారి రాజకీయ జీవితానికే సమాదిగా మారాయి. ఇలా ఒక సీనియర్ నాయకుడిని ఇష్టానుసారం పగ పట్టినట్లు వేధించడాన్ని తెలుగుప్రజలు అంగీకరించలేదు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత చంద్రబాబు నాయుడు అమరావతి రాజధాని నిర్మాణం కోసం ఎంతో కష్టపడ్డాడు. అదే సమయంలో పోలవరం మీద కూడా ఎంతో దృష్టిపెట్టారు. కాని జగన్ వచ్చి అటు అమరావతిని చిన్నాభిన్నం చేశాడు. పోలవరం వదిలేశాడు. ఆంధ్రప్రదేశ్ అభివృ ద్ధిని కుంటుపడేలా చేశాడు. కేవలం ప్రతీకారరాజకీయాలపైనే జగన్ ఎక్కువ దృష్టిపెట్టాడు. పైగా మూడు రాజధానులను తెరమీదకు తెచ్చి, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీశాడు. అమరావతి రాజదాని నిర్మాణం పూర్తయితే తనకంటే చంద్రబాబుకే ఎక్కువ పేరు వస్తుందని అనుకున్నాడు. అభివృద్ధిని కొనసాగించాల్సిన చోట ఆపేశాడు. విశాఖను రాజధాని చేస్తానన్నాడు. కర్నూలును న్యాయ రాజధాని అన్నాడు. అమరావతిని ఏదో రకంగా దెబ్బతీసే కుట్ర చేశాడు. దాంతో ప్రజలు ఐదేళ్లపాటు సంయమనం పాటించారు. సమయం చూసి జగన్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టారు.

### ఈ ఎన్నికల తెలుగుదేశం పార్టీకే అధ్బుతమైన విజయం అని చెప్పకతప్పదు..

ఇంతటి విజయం గతంలో తెలుగుదేశం ఎన్నడూ చూడలేదు. ఎన్టీఆర్ సమయంలో కూడా ఇంతటి ప్రభంజనం కనిపించలేదు. అసలు వైసిపికి ప్రతిపక్ష హెూదా లేకుండాపోవడం అంటేనే విచిత్రం. 1994లో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్‌కు కేవలం 26 సీట్లకు పరిమితం చేసి ప్రతిపక్ష హెూదా లేకుండా ఆనాడు చేసిన ఘనత తెలుగుదేశంకే దక్కింది. ఇప్పుడు వైసిపికి అసలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోనే చోటు లేకుండా చేసిన ఘనత చంద్రబాబుకు దక్కింది. గత ఎన్నికల్లో 23 అసెంబ్లీ, 3పార్లమెంటు సీట్లకు పరిమితమైన తెలుగుదేశంపార్టీని నామ రూపాలు లేకుండా చేయాలని జగన్ చేయని ప్రయత్నం లేదు. కాని ఇప్పుడు ఇప్పుడు జగన్‌కు అందులో సగం అసెంబ్లీ సీట్లు వచ్చేలా ప్రజలు తీర్పిచ్చారు. లోక్‌సభలో వైసిపికి ప్రాతినిధ్యమే లేకుండా చేశారు. దీన్నే ఖర్మ ఫాలోస్ అంటారు. ఇక తెలుగుదేశంపార్టీకి జనసేన తోడవడంతో అసలు కూటమికి పట్టపగ్గాలులేకుండాపోయాయి. జనసేన పోటీచేసిన అన్ని సీట్లు గెవడం అంటే సామాన్యమైన విషయం కాదు. పవన్ ఎంతో కసిగా పనిచేశారు. ఆయన అభిమానులు కూడా ఈసారి గట్టిగా పనిచేశారు. నినాదాలు కాదు, ఓట్లు వేయండి. నన్ను గెలిపించండి. అభివృద్ధి అంటే ఎలా వుంటుందో చూపిస్తానంటూ జనసేనాని పవన్ మాటలు ప్రజలు బలంగా నమ్మారు. పైగా బైబై జగన్ అంటూ పవన్ చేసిన ఎత్తిపొడుపులు ప్రజలు బాగా ఆదరించారనే చెప్పాలి. లేకుంటే ఇంతటి సునామీ రాదు. ఇక గతంలో 2014లో బిజేపి, జనసేన, తెలుగుదేశం మూడు పార్టీలు కలిసి ఆనాడు జగన్‌ను ఎదుర్కొన్నాయి. విజయం సాధించాయి. తర్వాత తెలుగుదేశంపార్టీ బిజేపికి దూరమైంది. ప్రత్యేక హెూదా మీద చంద్రబాబు ప్రధాని మోడీని దూరం చేసుకున్నారు. జనసేన కూడా 2019 ఎన్నికల్లో ఒంటిరిపోరాటం చేసింది. అది జగన్‌కు బాగా కలిసివచ్చింది. మూడు పార్టీలకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మరి ఇప్పుడు మళ్లీ ఆ మూడు పార్టీలు ఏకమై జగన్‌ను కోలుకోలేని దెబ్బకొట్టారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్తచరిత్ర లిఖించారు. అయితే జగన్‌కూడా ఇంతటి పరాభవం గుర్తించలేదు. తెలంగాణలో కేసిఆర్ లాగానే జగన్ ప్రజలకు దూరమయ్యాడు. ఇంటికే పరిమితమయ్యాడు. నాయకులకు అందుబాటులో లేకుండా వున్నాడు. చంద్రబాబు మీద కక్షపూరిత రాజకీయాలకే సమయం వెచ్చించాడు. దాంతో ప్రజలు జగన్‌ను వద్దనుకున్నారు. బైబై జగన్ అన్నారు...



ఏపీ ఎన్నికల్లో విజయంపై చంద్రబాబు ఫ్యామిలీ సంబరాలు



## టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు నివాళి అర్పించిన చంద్రబాబు

**అమరావతి,నేటిధాత్రి:**
ఏపీలోని మంగళగిరిలో ఉన్న టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. మంగళవారం వెలువడ్డ ఎన్నికల్లో ఫలితాల్లో కూటమి ఘన విజయం దిశగా సాగుతుండడంతో హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు చేరుకున్న బాబుకు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రజలకు అభివాదం తెలుపుతూ పార్టీ కార్యాలయంలోకి వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
అంతకుముందు హైదరాబాద్‌లోని నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాలను జరుపుకున్నారు. భార్య భువనేశ్వరి, కొడుకు నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి, మనవడు, తదితరులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, బీజేపీ, జనసేనలు 175 స్థానాలున్నా అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటి వరకు టీడీపీ 119 స్థానాలు, జనసేన 20, బీజేపీ 7 స్థానాల్లో విజయం సాధించగా, 8చోట్ల అధికార వైసీపీ గెలుపొందింది .

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



బుధవారం 05-06-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 56 రూ॥ 6.00





# గులాబీ నలిగిపోయింది!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- పార్టీ పెట్టినప్పటి నుంచి మొదటి సారి ఘోరంగా వాడిపోయింది.
- బీఆర్ఎస్ మార్పుతో గులాబీ బతుకు బస్టాండైంది.
- తెలంగాణ ఆత్మలేని బీఆర్ఎస్‌కు కర్రువాతే మిగిలింది.
- తెలంగాణ రాజకీయాలకు కేసిఆర్ పనికి 'రావు' పొమ్మన్నారు.
- కేసీఆర్ జనంలోకి వచ్చినా నమ్మలేదు.
- కేసీఆర్ మొసలి కన్నీరు కనిపెట్టారు.
- బస్సు యాత్రను తుస్సు చేశారు.
- కేసీఆర్ యాత్రను తేలికగా తీసుకున్నారు.
- జనమెచ్చి నమ్మించి మళ్ళీ బీఆర్ఎస్‌ను ముంచారు.
- బస్సు యాత్ర కొచ్చిన వాళ్లు కూడా ఓట్లేయలేదు.
- కేంద్ర రాజకీయాలకు కేసిఆర్ పనికి రాడని తేల్చేశారు
- మొత్తంగా ఐదేళ్ల తర్వాత చూద్దాం...పో పంపించేశారు.

## తెలంగాణ పార్లమెంటు ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్‌ను పాతాళానికి తొక్కేశారు.

**హైదరాబాద్,నేటిధాత్రి:**

అవును...గులాబీ నలిగిపోయింది. జనం నలిచి నలిచి వదిలేశారు. పైగా బిఆర్ఎస్ పార్టీయే చేజేతులా నలిపేసుకుంది. ఇంతకన్నా దౌర్భాగ్యం ఏ పార్టీకి వుండకపోవచ్చు. తనను తాను ఆత్మ వంచన చేసుకునే పార్టీ ప్రపంచంలో ఎక్కడా వుండదు. కాని ఎన్నుకున్న ప్రజలను మర్చిపోయే పార్టీ అధినేత కేసిఆర్ తప్ప మరొకరు వుండరేమో! ఆదరించిన వారికి దూరంగా బహుషా కేసిఆర్ తప్ప మరొకరు దూరంగా వుండరేమో!! ఇది బిఆర్ఎస్ పెద్దలు అంగీకరించినా, అంగీకరించకపోయినా ఇది నిజం..పచ్చి నిజం. లేకుంటే ప్రజలు ఎందుకింత చీ కొడతారు..ఎందుకింత దూరం పెడతారు. టిఆర్ఎస్ పార్టీ పెట్టిన నాటి నుంచి ఇంతటి ఘోరమైన పరాభవం ఆ పార్టీకి ఏనాడు లేదు. ఉద్యమ కాలంలో ఆపార్టీకి వున్న ఊపు మరొక పార్టీకి లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆ పార్టీని ఆదిరించినంతగా తెలంగాణ ప్రజలు మరో పార్టీని ఆదరించలేదు. కాని దాన్ని కేసిఆర్ నిలుపుకోలేకపోయారు. అధికారంలో వున్నంత కాలం మంత్రులను ముఖ్యమంత్రి కలవకపోయినా వాళ్లు కడుపులోపెట్టుకున్నారు. ఎమ్మెల్యేలను కలవకపోయినా వాళ్లు మనసులో పెట్టుకున్నారు. ఒక దశలో ప్రజల దగ్గరకు రాకపోయినా గుండెల్లో పెట్టుకున్నారు. కాని అదే రాను రాను మరింత కేసిఆర్‌ను ప్రజలకు దూరం చేసేదాకా తెచ్చుకున్నది. ఇది ముమ్మాటికీ స్వయం కృతాపరాధమే. ఇక బిఆర్ఎస్‌కు తెలంగాణలో భవిష్యత్తు లేదు. రాదు. ఇక రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలు కేసిఆర్ మాట వినే పరిస్థితి వుండదు. ఆయన మాటలు నమ్మే పరిస్థితి అసలే వుండదు. ఎందుకంటే టిఆర్ఎస్‌కు బిఆర్ఎస్ పేరు మార్పుతోనే బతుకు బస్టాండైంది. పార్టీ పేరు మార్చే క్రమంలో, జాతీయ రాజకీయాలంటే కేసిఆర్ సొల్లు చెప్పిన ప్రతి సందర్భంలో తెలంగాణ సమాజం హెచ్చరిస్తూనే వుంది. మేదావులు మేలుకొలిపే ప్రయత్నం చేసింది. మీడియా కూడా జనం నాడిని రాస్తూనే వచ్చింది. బిఆర్ఎస్‌లో తెలంగాన ఆత్మ లేదని అందరూ అన్నారు. అయినా కేసిఆర్ ఎవరి మాట వినలేదు. అంతా నా ఇష్టం అనుకున్నాడు. అదే ఇప్పుడు కొంపముంచింది. అయితే దాంతో మునిగేది ఆయన ఒక్కడే కాదు. ఆ పార్టీని నమ్ముకొని రెండున్నర దశాబ్దాలుగా రాజకీయ భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న వారి ఆశలు కూడా అడియాసలు చేశాడు. ఉద్యమ సమయంలో కనీసం పార్టీకి చెందిన సంస్థాగత నిర్మాణం బలంగా వుండేది. కాని పదేళ్లపాటు అధికారంలో వున్నా పార్టీ సంస్థాగత నిర్మాణం చేసే తీరక లేకుండాపోయింది.. గ్రామీణ ప్రాంతం నుంచి, రాష్ట్ర స్థాయి దాకా పార్టీ పదవులు పంచేందుకు కూడా ఇష్టపడలేదు. పైగా పదేళ్లపాటు అదికారంలో వున్నా, పార్టీకోసం పనిచేసిన,తెలంగాణ ఉద్యమంలో కీలమైన వారికి కనీసం నామినేటెడ్ పదవులు కూడా పూర్తి స్థాయిలో పంచలేదు. ఇలా నమ్మిన వారిని నట్టేట ఎంత ముంచినా పట్టుకొని వేళాడారు. ఇప్పుడు వారంతా దూరమై, జెండా పీకే దాకా వచ్చే కాలమే కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు కేసిఆర్ ఎవరికీ అక్కరకు రాని వ్యక్తి. నాయకుడు అని కూడా అనలేని పరిస్థితి. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి శత్రువు. కేంద్రంలో బిజేపికి శత్రువు. రెండు పార్టీలకు ఉమ్మడి శత్రువుగా వుంటూ, పార్టీని నడపడం కేసిఆర్ వల్ల కాదు. కేసిఆర్ జనంలోకి రాడు. కూర్చున్న చోట గుర్రాలు మలుపుతా అంటే ఎవరూ ఇప్పుడు అంగీకరించరు. తెలంగాణ ఉద్యమ కాలంలోనైనా నడిచింది.కాని ఇప్పుడు నడవదు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణసమాజమంతా ఏకమైన పోరాటం చేసింది. ఆఖరున వచ్చిన మమ అనిపించడం అలవాటు చేసుకొన్న రోజులు కావివి.

### పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కేసిఆర్ ఇక నీవు రాజకీయాలకు, ప్రజా సేవకు పనికిరావు పో అన్నంత పనిచేశారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించినా, బలమైన ప్రతిపక్షంగా వుండాలని కోరుకున్నారు. జాతీయ రాజకీయాలకు కేసిఆర్ అవసరమే లేదన్నంతగా తెలంగాణ ప్రజలు తీర్పునిచ్చారు. నల్లగొండ సభలో నాకు మరోసారి అవకాశమిస్తే డిల్లీలో అగ్గి పెట్టేవాణ్ణి అని గొప్పలు చెప్పుకున్నాడు. ఇటీవల తెలంగాణ భవన్‌లో ప్రదాని రేసులో వున్నానని ప్రగల్భాలు పలికాడు. ఇప్పుడు కనీసం ఒక్కసీటు కూడా గెల్చుకోలేక చతికిలపడ్డాడు. కనీసం కామారెడ్డిలో ఓడిపోయానన్న సోయి కూడా కేసిఆర్‌కు లేకుండాపోయింది. ఇప్పుడు తన సొంత జిల్లాలోనే పార్లమెంటు చే జారింది. సరిగ్గా ఎన్నికల ముందుకు ప్రజల్లోకి రావడం మాయ మాటలు నాలుగు చెప్పి మోసం చేయడం అలవాటు చేసుకున్న కేసిఆర్‌కు పార్లమెంటు ఎన్నికల్లో మంచిగానే కర్రుకాల్చి వాటపెట్టారు. కనీసం ఒక్క సీటు కూడా ఇవ్వకుండా దూరం పెట్టారు. ఎన్నికల ప్రచారంలో బస్సుయాత్ర అంటూ వచ్చి పదమూడు రోజులు పాటు ప్రజల్లో తిరిగితే సరిపోతుందనుకున్నాడు. అందుకే కేసిఆర్ జనంలోకి వచ్చినా ఎవరూ నమ్మలేదు. హైదరాబాద్ ప్రజలు నమ్మలేదు. ఉత్తర తెలంగాణ ప్రజలు ఆదరించలేదు. దక్షిణ తెలంగాణ మాత్రం అసలు కేసిఆర్‌ను గుర్తించినట్లే లేరు. ఖమ్మం, నల్లగొండలో కాంగ్రెస్ మెజార్టీలు చూస్తే కేసిఆర్ దిమ్మ తిరగాల్సిందే. అసెంబ్లీ ఎన్నికలైన తర్వాత సరిగ్గా పార్లమెంటు ఎన్నికలకుముందు జనంలోకి వచ్చి మెసలి కన్నీరు కార్చితే నమ్ముతారునుకున్నాడు. కాని ప్రజలు కేసిఆర్‌ను విశ్వసించలేదు. బిజేపి వైపు చూశారు. గత పదిహేనేళ్లుగా చెప్పిందే చెప్పి, ప్రజలను కేసిఆర్ విసిగిస్తూ వచ్చాడు. ఎక్కడికెళ్లినా నేను తెలంగాణ కోసం కొట్లాట మొదలు పెట్టిన నాడు అంటూ చెప్పడం ఒక్కటే అలవాటు చేసుకున్నాడు. పదేళ్ల పాటు పరిపాలనచేసిన నాయకుడు తాను చేసి చూపించిన అధ్భుతాలను చెప్పాలి. నా జీవితంలో తెలంగాణ సాధించడం కాన్న గొప్పవిషయం ఏమి వుండదని ఉద్యమ కాలంలో చెప్పాడు. తెలంగాణ ప్రకటన వచ్చిన తర్వాత తెలంగాణ సాదించిన విజయం చాలు. నా జీవితం ధన్యం అన్నాడు. తెలంగాణ అభివృద్ధికి కాపాల కుక్కలా వుంటానన్నాడు. కాని పార్టీ అధికారంలోకి వస్తే దళితుడే ముఖ్యమంత్రి అని ప్రకటన చేశాడు. గెలవగానే సిఎం కుర్చీలో కూర్చున్నాడు.

### పదేళ్ల పాటు పాలన చేసి చెప్పుకోవడానికి ఏం చేశావంటే చూపించడానికి ఏమీ లేదు. కాళేశ్వరం కథ కంచికి చేరింది.

అది ఎప్పుడో కూలిపోయింది. లక్షకోట్లు నీళ్లపాలు చేసి, తెలంగాణ సొమ్ము దిగమింగి, కాంట్రక్టర్లను బతికించి, తన ఆస్దులు పెంచుకొవడం తప్ప కేసిఆర్ చేసిందేముందనేది తెలంగాణ సమాజమే ప్రశ్నిస్తోంది. కాళేశ్వరం కట్టినన్ని రోజులైనా నీళ్లివ్వలేదు. రెండో ఏడాదే పంపు హౌజులు మునిగిపోయాయి. బాహుబలి మోటార్లు కాస్త చెడిపోయాయి. మరో ఏడాదికే కాళేశ్వరానికే బుంగలు పడ్డాయి. ఇంకా కేసిఆర్ గొప్పలు చెబుతుంటే జనం ఓట్లేయకుండా సమయం చూసి చీకొట్టారు. ఓడించారు. కాళేశ్వరం ఎలా కడుతున్నామంటే ప్రపంచంలోనే అంత అధ్భుతమైన ప్రాజెక్టు లేదన్నంతగా గొప్పలు చెప్పుకున్నాడు. భూకంపాలను సైతం తట్టుకుంటుందని గొప్పలు చెప్పాడు. చెమట చుక్కలురంగరించి కట్టాన్నాడు. రీడిజైన్ తానే స్వయంగా చేసి, రక్తం దారపోశానన్నాడు. ఇంతింత లేకి మాటలు మాట్లాడుతున్నప్పుడే జనం నిర్ణయం తీసుకున్నారు. ఇక కేసిఆర్‌ను పక్కన పెట్టడమే మంచిదని గట్టిగా ఫిక్స్ అయ్యారు. ఏ పల్లె పేరు చెప్పి తెలంగాణ సొమ్మంతా దుబారా చేశాడో అదే పల్లె జనం ఓడించారు. మళ్లీ అదే పల్లెజనం ఏడుస్తున్నారంటూ కొత్త కథ..పిట్ట కథలు చెప్పుకుంటూ ప్రజల్లోకి వెళ్లాడు. పంటలు ఎండిపోయాయన్నాడు. తాను అధికారంలో వున్ననాడే నీళ్లు లేవని, కాళేశ్వరం ఇవ్వలేదని తెలిసే వరి వేస్తే ఉరే అంటూ రైతులను బెరించాడు. అవన్నీ ప్రజలు మనసులో పెట్టుకున్నారు. కేసిఆర్ చేసేదేమీ లేదు. జనాన్ని ఉద్దరించేదేమీ లేదని గ్రహించారు. శాసన సభ ఎన్నికల్లో పల్లెలనుంచి బిఆర్ఎస్‌ను తరమికొట్టారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో ఎర్రగా కర్రు కాల్చి వాత పెట్టారు. కుయ్యో..మొర్రో అనేలా చేశారు...ఇక నీ రాజకీయాలు చాలని గట్టిగా ఓటు గుద్ది మరీ చెప్పారు. బైబై కేసిఆర్ అని తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌కు వీడుకోలు చెప్పారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

బుధవారం 05-06-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 56 రూ॥ 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



## టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌కి నా అభినందనలు

హైదరాబాద్, నేటిధాత్రి :
ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కి అభినందనలు తెలిపిన తెలంగాణ సీఎం అనుముల రెవంత్ రెడ్డి.
ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథం వైపు సాగుదాం అని పేర్కొన్నారు.



## సొంత జిల్లాలో సీఎం రేవంత్‌కు ఝలక్

- ఓటమి దిశగా కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్
- గెలుపు ఖాయం చేసుకున్న డీకే అరుణ

మహబూబ్‌నగర్, నేటిధాత్రి :
సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం ఖాయమయ్యింది.

8 లో



8 లో

## గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం

రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో గెలుపు



8 లో

## బీఆర్ఎస్ కుటుంబంలో సభ్యుడిని అయినందుకు గర్వంగా ఉంది

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

## ఎన్నికల బరిలో సినీ తారల విక్టరీ

- ఆధిక్యంలో హేమ మాలిని, కంగనా రనౌత్, సురేష్ గోపి
- అనద్రప్రదేశ్‌లో సత్తాచాటున్న పవన్, బాలయ్య


8 లో

# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ పార్టీలదే హవా




కడియం కావ్య (కాంగ్రెస్) వరంగల్





రఘువీర్ రెడ్డి (కాంగ్రెస్) నల్గొండ



రఘువీర్ రెడ్డి (కాంగ్రెస్) ఖమ్మం



బలరాం నాయక్ (కాంగ్రెస్) మహబూబాబాద్



గోడం నగేష్ (భాజపా ) ఆదిలాబాద్



సురేష్ షెట్కార్ (కాంగ్రెస్) జహీరాబాద్



రఘునందన్ రావు (భాజపా) మెదక్



కిరణ్ కుమార్‌రెడ్డి (కాంగ్రెస్) భువనగిరి



మల్లు రవి (కాంగ్రెస్) నాగర్‌కర్నూల్



బండి సంజయ్ (భాజపా) కరీంనగర్



ధర్మపురి అర్వింద్ (భాజపా) నిజామాబాద్



గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్) పెద్దపల్లి



ఈటెల రాజేందర్ (భాజపా) మాల్కాజిగిరి



కిషన్ రెడ్డి (భాజపా) సికింద్రబాద్



అసదుద్దీన్ ఓవెసీ (ఎంఐఎం) హైదరాబాద్



కొండా విశ్వేశ్వర్ రెడ్డి (భాజపా) చేవెళ్ల



డీకే అరుణ (భాజపా) మహబూబ్‌నగర్



## బీఆర్ఎస్ ఫినిక్స్ పక్షిలాంటిది.. మళ్లీ పుంజుకుని ప్రజల పక్షాన నిలబడతాం

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి :
బీఆర్ఎస్ పార్టీ ఫినిక్స్ పక్షిలాంటిది అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి నిరాశ కలిగించేదే అయినప్పటికీ.. తిరిగి పుంజుకుని ఎప్పటిలాగే ప్రజల పక్షాన నిలబడతామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ స్పందించారు.
టీఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి గడిచిన 24 ఎన్నికల్లో ఎన్నో ఉత్తానపతనాలు చూశామని కేటీఆర్ అన్నారు. ఇందులో తెలంగాణ సాధననే తమకు అతిపెద్ద కీర్తి అని చెప్పారు. వరుసగా రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తమకు పట్టం కట్టారని అన్నారు. ఇప్పుడు 1/3 సీట్లతో ప్రతిపక్షంగా ఉన్నామన్నారు. అయితే ఇవాల్టి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తమకు నిరాశ కలిగించాయని.. అయినప్పటికీ తిరిగి పుంజుకుని ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు.

## భవిష్యత్తుపై ఆశలతో ముందుకు కదులుతాం

ఎమ్మెల్యే హరీశ్‌రావు



8 లో



## రెండు చోట్లా రాహుల్ మార్క్

- వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీలో భారీ మెజారిటీ
- దేశవ్యాప్తంగా పుంజుకున్న ఇండియా కూటమి
- గతంకంటే ఎక్కువ సీట్లలో గెలుపు దిశగా అడుగులు
- మోడీ 400 సీట్ల ఆశలకు గండి

## యూపీలో బీజేపీకి షాకింగ్ ఫలితాలు

- గతంలో 64 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే కూటమి
- 35 స్థానాల్లో మాత్రమే జయకేతనం దిశగా అడుగులు

న్యూఢిల్లీ, నేటిధాత్రి : ఢిల్లీలో అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ఉత్తరప్రదేశ్ గుండా వెళ్లాలని

8 లో

# లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

- మరోమారు సంకీర్ణానికి ఓటేసిన ప్రజలు
- బీజెపి, కాంగ్రెస్ పార్టీలకు దక్కని సంపూర్ణ మెజార్టీ
- 246 సీట్ల వద్దే ఆగిన బీజెపి ప్రయాణం
- మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు
- మెజార్టీ ఎన్‌డిఎ పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యం
- ఎన్‌డిఎలో కీలకం కానున్న చంద్రబాబు, నితీశ్ కుమార్
- ఆచితూచి అడుగులు వేయనున్న కాంగ్రెస్ కూటమి
- నేడు ఎన్‌డిఏ కూటమి నేతల సమావేశం



న్యూఢిల్లీ, నేటిధాత్రి :
సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ

8 లో

## తెలంగాణ టెట్ ఆన్సర్ 'కీ' విడుదల

- జూన్ 12న ఫలితాలు విడుదల

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024)కు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' విడుదలైంది. కాగా తెలంగాణ టెట్ పరీక్షలు మే 20న ప్రారంభంకాగా జూన్ 2 వరకు కొనసాగాయి. పరీక్షలు ముగిసిన ఆ మరుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్ షీట్స్‌ను కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా ఆన్సర్ కీలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి, ఫైనల్ ఆన్సర్ కీతోపాటు

8 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
05-06-2024 బుధవారం

# నీట్ యూజీ తుది ఆన్సర్ 'కీ' విడుదల

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5వ తేదీన నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఫలితాల వెల్లడికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సమాయత్తమవుతోంది. ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫైనల్ ఆన్సర్ కీ మంగళవారం విడుదలైంది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు నీట్ యూజీ తుది ఆన్సర్ కీని అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జూన్ 14న నీట్ యూజీ ఫలితాలు విడుదలకానున్నాయి. కాగా ఈ పరీక్షకు దేశ వ్యాప్తంగా 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వీరందరికీ మే 5న దేశవ్యాప్తంగా 571 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష జరిగింది. నీట్ యూజీలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

# మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం


**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
సిరిసిల్ల కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తంగళ్ళపల్లి మండలం నుండి మండల బిఆర్ఎస్. పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ నాలుగోవ డివిజన్లోబలపరిచిన అభ్యర్థి అడ్డగట్ల మురళి గెలుపుకై ఎన్నికల ప్రచారం నిర్వహించారు స్థానిక కౌన్సిర్ తో పాటు మండల నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల పాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు పడిగల రాజు సిరిసిల్ల



మున్సిపల్ నాయకులు అన్నారు శ్రీనివాస్ లింగంపల్లి సత్యనారాయణ పోచవేని సత్య ఎల్లయ్య జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామా గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణమ్మ ఘన విజయం

- సీఎం ఇలాఖాలో డీకే అరుణమ్మ ప్రభంజనం..
- పాలమూరులో డీకే దండయాత్ర..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని బిజెపి అభ్యర్థి డీకే అరుణ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మొన్నే శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పై 3100 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందరు.డీకే అరుణమ్మ తొలి రౌండ్ నుంచి ఆదిత్యంలో కొనసాగుతూ వచ్చి అరుణమ్మ, ఎక్కడ తగ్గేదే లేదు అంటూ చివరిరౌండ్ ముగిసే వరకు స్వల్ప మెజారిటీతో గెలిచిన అరుణమ్మ కొడంగల్ షాద్నగర్ మహబూబ్ నగర్ కాంగ్రెస్ కు పెరిగిన ఓటింగ్ శాతం పాలమూరులో జేజమ్మకే జై కొట్టిన జనం సొంత ఇలాఖాలో సీఎం కు చేదు అనుభవం.

# తెలుగు యూవత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్ ఆధ్వర్యంలో టీడీపీ విజయోత్సవ సంబరాలు

**వరంగల్, నేటిధాత్రి :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ గెలుపు సందర్భంగా వరంగల్ పడమర నియోజకవర్గంలో తెలుగు యూవత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్ నాయకత్వంలో హనుమకొండ చౌరస్తాలో స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు బండి పుల్లయ్య , టీడీపీ పడమర, నియోజకవర్గ ఇంచార్జి ఎండీ రహీంలు పాల్గొన్నారు.



# గాలి బీభత్సవానికి నేలపాలైన రేకుల షెడ్డు

**చందుర్తి, నేటిధాత్రి:**
గాలి బీభత్సం ఎగిరిపోయిన నిరుపేద ఇంటి పై రేకులు తన సొంత గ్రామంలో ఉపాధి లేక పొట్ట చేత పట్టుకుని ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలు వెళ్లి కాయకష్టం చేసి గత సంవత్సరం నూతనంగా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన కీర్తి (మేర) వెంకటేష్ %ం/శీ% మేర సత్తయ్య నూతనంగా రేకులతో ఇల్లు నిర్మాణం చేసుకున్నాడు కానీ మంగళవారం వీచిన ఈదురు గాలుల దుమారానికి వెంకటేష్ ఇంటి పైన కప్పిన రేకులు ఎగిరిపోయి సమీపంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో పడిపోయాయి దీంతో గాలి దుమారానికి రేకులు ఎగిరిపోయి పడడంతో నిరుపేద కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లింది కుటుంబీకులు తీవ్ర దుఃఖంతో ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కన్నీరు మున్నీరయ్యారు. బీద కుటుంబమైన వారికి ప్రభుత్వ పరంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. అలాగే నిరుపేద కుటుంబం కావడంతో దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి అతనికి సహాయం చేయవలసిందిగా వేడుకున్నారు.






**చిట్యాల, నేటిధాత్రి :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కొన్ని ఆసక్తికర విషయాలను నేటిదాత్రితో పంచుకున్న ఓదెల చంద్రమౌళి సైన్స్ టీచర్ సమస్త ప్రాణకోటికి జీవనాధారమైన భూమి నేడు నేడు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంది దానికి కారణం మనమే, అభివృద్ధి పేరిట మన భూమిని మనమే నాశనం చేస్తున్నాము. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం నేటి పారిశ్రామిక విప్లవంతో భూమి అంతం తప్పదా. ప్లాస్టిక్ పర్యావరణాన్ని పాడు చేస్తుందా. అరుదైన జీవజాతులు ప్రపంచంలో అంతరించిపోతూనే ఉన్నాయి రోజురోజుకు పర్యావరణంలో గణనీయమైన మార్పులు వస్తున్నాయి దీనితో అకాల వర్షాలు తీవ్రమైన ఎండలు తీవ్రమైన కరువు ఇలా ఎన్నో బీభత్సవాలకు కారణం పర్యావరణంలో వచ్చే మార్పులే ఎందుకు పర్యావరణంలో మార్పులు సంభవిస్తున్నాయి కారణం మనుషులు చేసేటువంటి కాలుష్యం వాతావరణ కాలుష్యం పలు రకాలుగా జరుగుతుంది.
గ్రీన్ హౌస్ గ్యాస్‌లో ఫ్యాక్టరీ నుండి వచ్చేటువంటి ప్రమాదకరమైనటువంటి కెమికల్స్ మరియు రైతులు వాడేటువంటి రసాయన ఎరువులు మరియు ప్లాస్టిక్ రెవల్యూషన్ ఇలా ఎన్నో కారణాల వల్ల ఈరోజు పర్యావరణము సమతుల్యతను కోల్పోయింది. ఐక్యరాజ్యసమితి 1972 సంవత్సరంలో ఈ పర్యావరణ దినోత్సవం జరపాలని నిర్ణయించింది మొదటి పర్యావరణ దినోత్సవం 1973 జూన్ 5న ఒకే ఒక్క భూమి అనే థీమ్ తో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. 2024 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సౌదీ అరేబియా దేశము నిర్వహిస్తుంది దీని యొక్క థీమా

**మనభూమి మన భవిష్యత్తు.., అభివృద్ధి భూ వినాశనానికి కారణం...**

- సమస్త ప్రాణకోటికి పుట్టినిల్లు మన భూమి.
- అభివృద్ధి పేరుట భూమిని నాశనం చేస్తున్నామా?
- ప్లాస్టిక్ పర్యావరణాన్ని పాడు చేస్తుందా ?

అభివృద్ధి పేరుతో అడవులు నరికి వేయటం విచ్చలవిడిగా ఫ్యాక్టరీలు నిర్మించడం అందులో నుండి వ్యర్థపదార్థాల ద్వారా భూ కాలుష్యము వాయు కాలుష్యం జరిగి విపరీతమైనటువంటి వాతావరణ అసమతుల్యత ఏర్పడుతుంది. గ్రీన్ హౌస్ గ్యాస్ ల ప్రభావం వల్ల భూ వాతావరణం వేడెక్కి మంచు ఖండాలు కరిగి సముద్ర మట్టం నిత్యం పెరుగుతూనే ఉంది దీనివల్ల ఎన్నో జీవరాసులకు అనువైనటువంటి ఈ భూమి కాస్త ఈ నీటిలో మునిగిపోతుంది. అదేవిధంగా ప్లాస్టిక్ ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న ఒక పెద్ద సమస్య ప్లాస్టిక్ వాడకం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతుంది దీనివల్ల వాతావరణంలో అనుకొని మార్పులు సంభవిస్తున్నాయి ఇకముందు మనం ఊహించలేనటువంటి మార్పులు సంభవించే ప్రమాదం ఉంది ఈ ప్లాస్టిక్ వాడటం వల్ల ఇప్పటికే పలు దేశాలు ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో బ్యాన్ చేసినప్పటికీ ఇంకా ప్లాస్టిక్ ను అన్ని దేశాలు పూర్తిగా నిర్మూలించలేకపోతున్నాయి. అదేవిధంగా వ్యవసాయానికి పనికిరాని భూమి ఎడారిగా మారిపోతుంది. అడవులతో పచ్చగా ఉండవలసిన భూమి ఈరోజు ఎడారులతో చెట్లు చేయమని లేకుండా నిరుపయోగంగా మారిపోతుంది. అదేవిధంగా ప్రపంచంలో కొన్ని జీవజాతులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. మనిషివాడేటువంటి రసాయనాలు మరియు ఫ్యాక్టరీలను వచ్చేటువంటి వ్యర్థ పదార్థాల వల్ల కొన్ని అరుదైన జీవజాతులు అంతరించిపోతూనే ఉన్నాయి. ఇప్పటికే అంతరించిపోయిన జీవజాతులు కొన్ని మిలియన్ సంఖ్యలు ఉన్నాయంటే అతిశక్తి కాదు వీటికి కారణం పర్యావరణంలో జరుగుతున్నటువంటి మార్పి ఇది మానవుని తప్పిదం వల్లే జరుగుతుంది.
ఈ భూమిని కాపాడడం ఏ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థలో లేకపోతే ఎన్జీవోలదో లేకపోతే ఏదో కొద్ది మంది వ్యక్తులతో కాదు ప్రతి పౌరుడు భూగ్రహం పైన ఉన్నటువంటి ప్రతి పౌరుడు భూమిని కాపాడడానికి తన వంతు కర్తవ్యాన్ని తాను నిర్వహించాలి.
కాలుష్య నిరంతర కరువులు కూడా తట్టుకునేటువంటి విధంగా పంటల్లో రూపొందించడం వ్యవసాయ భూములను పునరుద్ధరించడం అదేవిధంగా సేంద్రియ వ్యవసాయానికి తగిన మార్గదర్శకాలు రూపొందించడం ఫ్యాక్టరీ నుండి వచ్చేటువంటి వర్ధపదార్థాల నియంత్రణ అదేవిధంగా జనాభా నియంత్రణ కూడా ఇందులో భాగంగానే ఉంది.

**పర్యావరణ పరిరక్షణలో భారతదేశం...**

భారతదేశం అతి పురాతన కాలం నుండే పర్యావరణ పరిరక్షణ ఒక ధ్యేయంగా ఉండేది అందుకే భారతదేశంలో ప్రతి సంస్కృతి సంప్రదాయం పర్యావరణ పరిరక్షణ గానే ఉంటుంది. భారతదేశమే ప్రపంచ దేశాలకు ఆదర్శం రాజుల కాలం నుండి పర్యావరణాన్ని పరిరక్షించడం అనేది విధిగా నిర్వహిస్తుండేవారు.
వేద కాలం నుండి కూడా భారతీయులు పర్యావరణాన్ని దేవుడుగా భావిస్తూ భూతల్లిని గాలిని పశుపక్షాదులను కూడా దేవుళ్ళుగా భావించి పూజిస్తూ ఉండేటువంటి ఆచారాన్ని కొనసాగించేవారు. అందుకే పురాతన కాలంలో భారత దేశమే ప్రపంచ దేశాలకు దిక్సూచిగా ఉండేది. కానీ రాను రాను పాశ్చాత్య విష సంస్కృతి భారతీయులు చొరబడి పర్యావరణానికి విఘాతాన్ని కలిగిస్తుంది.
అందుకే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు పాటించి ఈ భూమిని మరికొన్ని సంవత్సరాలు బ్రతికేలాగ చేద్దాం. ప్రతి దేశం ప్రతి పౌరుడు, మూడు సూత్రాలు అనుసరించాలి,అవి రెడ్యూస్. రీస్, రీసైకిల్, మనందరం చేయి చేయి కలుపుదాం భూమిని కాపాడుదాం. ఇది మన బాధ్యత, మనభూమి, మన భవిష్యత్తు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**చందుర్తి సర్పంచ్ సిరికొండ ప్రేమల**

**చందుర్తి, నేటిధాత్రి:**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్దేశంతో క్రికెట్ క్లబ్ చందుర్తి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చందుర్తి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ సోమవారం విజయవంతంగా ముగిసింది. ఇట్టి టోర్నమెంట్లో మొత్తం ఐదు టీములు పాల్గొనగా ఒక్కొక్కటి నాలుగు చొప్పున మ్యాచ్లు ఆడారు. సోమవారం యాకూబ్ టీం కి, చింటూ టీం కి హోరా హోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్లో యాకూబ్ టీం గెలిచి టోర్నీ విజేతగా నిలిచింది.. టోర్నీ ప్రథమ విజేత యాకూబ్ టీం కి బహుమతితో పాటు రూపాయలు 10116, రెండవ విజేత చింటూ టీం కి బహుమతితోపాటు రూపాయలు 5116 పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు అందజేశారు. యువత సెల్ ఫోన్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడేందుకు క్రీడలను ఏర్పాటు చేసిన క్రికెట్ క్లబ్ వారిని పలువురు అభినందించారు.

# కాంటాలైనా కదలని ధాన్యం

- గణపురం మండలంలో ఐకెపి సెంటర్ల నిర్లక్ష్యం
- రైతుల ఇబ్బందులు దృష్టి పెట్టని అధికారులు
- మరో రెండు రోజుల్లో తెలంగాణలో భారీవర్ష సూచన

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి లారీలు రాకపోవడంతో కాంటాలైన ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే నిల్వ వుంటుందని రైతులు ఆరోపిస్తున్నారు లారీలు రాక ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రంలోనే నిలిచిపోయాయి అదేవిధంగా సకాలంలో కాంటాలు కాకపోవడంతో రైతులు సొంత ఖర్చులతో ట్రాక్టర్లు కిరాయిలకు తీసుకొని దగ్గర్లో ఉన్నటువంటి మిల్లులకు తరలించినప్పటికీ ట్రాక్టర్ల దిగుమతి కావడానికి రెండు మూడు రోజుల సమయం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెండు రోజుల్లో భారీ వర్ష సూచన ఉండడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు ఇప్పటికైనా స్థానిక గణపురం పిఎస్ఎస్ చైర్మన్ స్పందించి జిల్లా ఉన్నత అధికారులు



స్పందించి కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపించి కాంటాలైన ధాన్యం మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని గణపురం మండల రైతులు వేడుకుంటున్నారు

# అనారోగ్యంతో యూట్యూబ్ ఛానల్ విలేఖరి మృతి

**గణపురం, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన మరు పట్ల కుమార్ వయసు 47 సంవత్సరాలు సోమవారం రాత్రి తొమ్మిది గంటల 20 నిమిషాలకు వారి కుటుంబ సభ్యులు మరణించినట్లు తెలిపారు ఇతను యూట్యూబ్ ఛానల్ విలేఖరిగా కొనసాగిస్తున్నారు కొంతకాలంగా పేపర్ విలేకరిగా చేయడం జరుగుతుంది గత సంవత్సరం కాలంగా ఆనారోగ్య బాధపడుతున్నారు ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకు వెళ్లారు కానీ వారి పరిస్థితి విషమించగా ఇంటికి తీసుకొచ్చినారు ఆర్థికంగా లేకపోవడంతో మెరుగైన వైద్యం అందక మరణించడం జరిగింది ఆయనకు భార్య లావణ్య ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు భూపాలపల్లి జిల్లా రిపోర్టర్లు వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కానీ ప్రవేట్ పరంగా గానీ ఆ కుటుంబాన్ని ఆదుకొని అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.



# పత్తిపాకలో వరి రైతుల ఆందోళనలు

**నష్టపరిహారం ఇప్పించాలని వేడుకొంటున్న రైతులు**

**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేటమండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పలువురు రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోయారు. వరి పంట వేసి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పొట్ట దశకు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు మంగళవారం శాయంపేట ప్రెస్ క్లబ్‌ను ఆశ్రయించి గోడును వెల్లబోసుకున్నారు. మైలారం గ్రామానికి చెందిన శ్రీరాముల నరేష్ ఏజెంట్ హుజురాబాద్ మండలం బోర్నపల్లి గ్రామానికి చెందిన వజ్జిన పల్లి మొగిలి అనే ఇద్దరు సంయుక్తంగా కర్నూల్ సీడును 15 మంది రైతులకు 35 బ్యాగులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. మంచి ఫలితం ఉంటుందని నమ్మబలికినట్లు తెలిపారు. జనవరిలో విత్తనాలు వేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. వారు చెప్పిన పద్ధతి ద్వారానే వరి నారు వేసినట్లు తెలిపారు. పక్కన ఉన్న వేరే రైతుల పంట పొలాలు మంచి దిగుబడి వచ్చిందని, కానీ




మేము వేసిన వరి నారు ఇప్పటివరకు పచ్చగా ఉండి పొట్ట దశకు రాలేదని అన్నారు. వర్షాకాలం మొదలు కావడం వల్ల మేము వేసిన వరి పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు. మేమందరం 37 ఎకరాలలో తీవ్రంగా నష్టపోయాం. రైతుల పక్కకు ఉన్న భూమిలో పంటలు అయిపోయి అమ్ముకోవడం జరిగింది ఇది చూసిన రైతులు పంటజనులు కంకి రాకపోగా పచ్చగా ఉన్న దానిని చూసిన రైతులు కండ్లు కన్నీరు పెట్టుకున్నాయి. ఏజెంట్లకు,కంపెనీ యాజ మాన్యానికి తెలియజేసి నప్పటికీ వారు స్పందించడం లేదు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయాలని రైతులు వేడుకున్నారు. విచారణ జరిపి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో గడ్డమీది కర్ణాకర్, నాలికె మధుసూదన్, అంబాల మల్లయ్య, బుర్రి మహేందర్, అన్నేబోయిన రఘుపతి, నాలికె మహేందర్, రామ్ తదితర రైతులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

- రాస్తా రొకోల పేరుతో రోడ్ల మీదకు వచ్చి ప్రజా రవాణాకు, శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయలి.
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


**సిరిసిల్ల (నేటిధాత్రి):**
ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప, రాస్తా రొకోల పేరుతో రోడ్ల మీదకు వచ్చి ప్రజా రవాణాకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...సోమవారం గంభీరవుపేట్ మండలం గోరంటల గ్రామానికి చెందిన గొల్లపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి రోడ్ ప్రమాదంలో చనిపోగా ఎల్లయ్య కి సంబంధించిన బంధువులు రోడ్ ప్రమాదం చేసిన వ్యక్తి నుండి నష్ట పరిహారం పోలీసులు ఇప్పించాలని గోరంటాల బస్టాండ్ వద్ద రోడ్డుపై కూర్చుని ప్రజ రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ పోలీసు వారు చెప్పిన వినకుండా ఇబ్బందులు గురిచేసినా కుమిరిశెట్టి మహేందర్, మెండే సుమన్, అలివేలి మురళి, శనిగరపు ముత్తయ్య, అలి వెలి లక్ష్మయ్య , దండవేని మురళి అనే ఆరుగురు వ్యక్తులు పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండా కి చెందిన మమత అనే మహిళ ఆత్మహత్యా చేసుకొని చనిపోగా మమత కి సంబంధించిన కుటుంబ సభ్యులు మమత మరణానికి గోలియనాయక్ తండా కి చెందిన సతీష్ కారణం అని పోలీస్ వారికి పిర్యాదు చేయకుండా సతీష్ ఇంటి పై దాడి చేసిన 10 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ముందు వీర్నపల్లి మండలం బాబాయ్ చెరువు తండాలో చనిపోయిన మమతకు న్యాయం జరగాలని పోలీసులకు పిటిషన్ ఇవ్వమంటే ఇవ్వకుండా రోడ్‌పై కూర్చుని ప్రజా రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ పోలీసు వారు చెప్పిన వినకుండా ఇబ్బందులు గురిచేసినా 05 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ సందర్భాల్లో చనిపోయిన వారికి సంబంధించిన బందువులు ఏమైనా నష్టపరిహారం పోలీసులు ఇప్పించాలని రోడ్ల పై కూర్చుని ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ ప్రజ రవాణాకు ఇబ్బంది కలిగిస్తూ పోలీసు వారు చెప్పిన వినకుండా ఇబ్బందులు గురిచేసినా వారిపై జిల్లాలో ఇప్పటి వరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో 09 కేసులలో 52 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పిర్యాదు చేయాలని, అట్టి సమస్యపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.చట్టాన్ని తమ చేతులోనికి తీసుకుని రోడ్ల మీదకు వచ్చి సామాన్య ప్రజానీకానికి,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠిన వ్యవహారిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.



# సినిధాత్రి







## వేటపై పడి విరుచుకుతినే సింహంలా అల్లు అర్జున్

'పుష్ప-2' విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో మేకర్స్ వేగం పెంచారు. తాజాగా విడుదలైన 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామి' సాంగ్ ప్రేక్షకులను ఓ స్థాయిలో ఆకట్టుకుంటున్నది. ఇప్పటికే 'పుష్పరాజ్'గా రెండుమూడు స్టిల్స్ బన్నీవి విడుదల చేశారు. అలాగే, రష్మిక లుక్స్ కూడా రెండు మూడు విడుదల చేశారు. ఇక 'పుష్ప పుష్ప పుష్పరాజ్..' పాట అయితే.. రెండు తెలుగురాష్ట్రాల్లో మోత మోగిపోతున్నది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ ఒకటి వినిపిస్తున్నది. అది 'పుష్ప-2' ఇంటర్వెల్ గురించి. భారీ యాక్షన్ సీక్వెన్స్‌గా ఈ ఇంటర్‌వెల్ సీన్‌ని ప్లాన్ చేశారట దర్శకుడు సుకుమార్. ఈ ఫైట్‌లో వేటపై పడి విరుచుకుతినే సింహంలా కనిపిస్తారట అల్లు అర్జున్. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్ కానున్నది సమాచారం. మైత్రీమూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ స్వరాలందిస్తున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 15న ఈ సినిమా విడుదల కానుంది.

## ఇప్పుడు సురక్షితమైన చేతుల్లో ఏపీ.

ఏపీ అసెంబ్లీ ఫలితాల్లో సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి నుంచి తన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు పవన్ కల్యాణ్ 53 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతూ.. విజయం విక్టరీ దిశగా పయనిస్తున్నారు. వైఎస్సార్సీపీ అభ్యర్థి వంగా గీత వెనుకంజలో ఉన్నారు. పవన్ కల్యాణ్ అసెంబ్లీలోకి ఎంట్రీ ఇచ్చే దిశగా వెళ్తున్న నేపథ్యంలో టాలీవుడ్ యాక్టర్ సాయి దుర్గ తేజ్ ఎక్స్‌లో తన స్పందనను షేర్ చేసుకున్నాడు. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత, భవిష్యత్తు ఇప్పుడు సురక్షితమైన చేతుల్లో ఉంది. పవర్ తుఫాను అంటూ ట్వీట్ చేశాడు. పవన్‌కల్యాణ్ ఓ చిన్నారిని ఎత్తుకున్న స్టిల్ షేర్ చేయగా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.

## అవును నేను రిలేషన్‌లో ఉన్నా

తన తాజా సినిమా 'మనమే' ప్రమోషన్‌లో బిజీబిజీగా గడుపుతున్నది బెంగళూరుభామ కృతిశెట్టి. వరుసపెట్టి టీవీ ఛానళ్లకు ఇంటర్వ్యూలు ఇచ్చేస్తున్నది. ఈ క్రమంలో ఎదురవుతున్న చిలిపి ప్రశ్నలకు కూడా తెలివిగా సమాధానాలిచ్చేస్తున్నది ఈ అందాల బేబమ్మ. 'మీరు సింగిలా? రిలేషన్‌షిప్‌లో ఉన్నారా?' అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. 'నేను సింగిల్ కాదు. రిలేషన్‌లోనే ఉన్నా' అని సూటిగా సమాధానమిచ్చేసింది. ఎవరితో?' అనడిగితే.. 'నా పనితో.. నా పనితో రిలేషన్‌లో ఉన్నా' అంటూ నవ్వులు పూయించేసింది కృతిశెట్టి. కాబోయేవాడు ఎలావుండాలి? అనడిగితే.. 'మంచివాడై ఉండాలి. నిజాయితీపరుడై ఉండాలి. సాటివారిపై దయ కలిగినవాడై ఉండాలి' అంటూ అందంగా నవ్వేసింది. ఇంకా చెబుతూ 'నాకు డ్యాన్స్ చేయడం ఇష్టం. యాక్షన్ సినిమాలు ఇష్టం. హీరోల్లో రామ్‌చరణ్ అంటే అభిమానం. కలిసి నటించే అవకాశం వస్తే మిస్ చేసుకోను' అంటూ చెప్పుకొచ్చింది కృతిశెట్టి.



## బంపరాఫర్ కొట్టేసిన మంగళూరు సోయగం

మంగళూరు సోయగం పూజా హెగ్డేకు గత కొంతకాలంగా అదృష్టం కలిసి రావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు వరుసగా పరాజయం చెందడంతో రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను మంచి రోజుల కోసం ఎదురు చూస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేసిందీ భామ. ఆమె కోరుకున్నట్లుగానే తమిళంలో సూర్య సరసన నటించే బంపరాఫర్‌ను దక్కించుకుంది. ప్రస్తుతం సూర్య పీరియాడిక్ చిత్రం 'కంగువ'లో నటిస్తున్నారు. ఇది పూర్తయిన వెంటనే కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించనున్నారు. సూర్య నటించబోతున్న 44వ చిత్రమిది. ఈ నెలలోనే సెట్స్‌మీదకు వెళ్లనుంది. తాజాగా ఈ సినిమాలో కథానాయికగా పూజాహెగ్డేను ఖరారు చేశారు. 'బీస్ట్' తర్వాత పూజాహెగ్డే తమిళంలో మరే చిత్రంలో నటించలేదు. సుదీర్ఘ విరామం తర్వాత అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ చిత్రం తప్పకుండా పూజాహెగ్డే కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందని, ఆమె తిరిగి పూర్వ వైభవాన్ని సాధిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.





బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య ఉదంతం యావత్ దేశాన్ని కలచివేసింది. నాలుగేళ్ల క్రితం ముంబయిలోని సొంత అపార్ట్‌మెంట్‌లో ఆయన ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. సుశాంత్ మరణానంతరం ఆయన ఇంటిని కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. ముంబయిలో పేరొందిన రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ సైతం ఇల్లు అమ్మకం కష్టమని తేల్చిచెప్పారు. అయితే బాలీవుడ్ నటి ఆదాశర్మ ఆ ఇంటిని కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు వార్తలొచ్చాయి. తాజాగా ఆమె ఈ విషయాన్ని ధృవీకరించారు. సుశాంత్‌సింగ్ ఇంటిని కొనుగోలు చేశానని, ప్రస్తుతం తాను అదే ఇంట్లో ఉంటున్నానని తెలిపింది. 'నెల క్రితమే ఆ ఇంటిలోకి మారాను. మొదటి అంతస్తుని మొత్తం గుడిగా మార్చాను. ఈ ఇంట్లో అడుగుపెట్టగానే పాజిటివ్ వైబ్స్ కనిపించాయి. ఇంటిని పూర్తిగా ఆధునీకరించాను. ప్రత్యేకంగా మ్యూజిక్ రూమ్, డ్యాన్స్ స్టూడియోలను ఏర్పాటు చేశాను. టెర్రస్‌ను మొత్తం గార్డెన్‌లా మార్చేశా' అని చెప్పింది.

## ఇంటిని గుడిలా మార్చేసింది!









# నమీబియా సూపర్

- లో స్కోరింగ్ థ్రిల్లర్‌లో అద్భుత విజయం
- పోరాడి ఓడిన ఒమన్.. రాణించిన డేవిడ్ వీస్

పొట్టి ప్రపంచకప్ ఆరంభంలోనే సంచలనాలకు వేదికవుతోంది. ఈసారి 20 జట్లతో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో 'పసికూన'లు సైతం సత్తా చాటుతున్నాయి. తొలిరోజు అమెరికా, కెనడా 'హైస్కోరింగ్ గేమ్' అభిమానులను ఉర్రూతలూగిస్తే రెండో రోజు నమీబియా, ఒమన్ మధ్య బార్బడోస్ వేదికగా జరిగిన 'లో స్కోరింగ్ థ్రిల్లర్' ఫ్యాన్స్‌కు అసలైన టీ20 మజాను పంచింది. ఇరుజట్లూ 109 పరుగులు చేయడానికి నానా తంటాలు పడటంతో మ్యాచ్ 'టై'గా ముగిసింది. కానీ ఫలితం నిర్ణయించే 'సూపర్ ఓవర్'లో అదరగొట్టిన నమీబియానే విజయం వరించింది. ఆ జట్టు ఆల్‌రౌండర్ డేవిడ్ వీస్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఓడినా ఒమన్ పోరాటం ఆకట్టుకుంది.

బార్బడోస్: టీ20 ఫార్మాట్ అంటేనే బ్యాటర్ల బాదుడుకు మారుపేరు. కానీ స్వల్ప స్కోర్లు నమోదైన మ్యాచ్‌లలోనే అసలైన క్రికెట్ మజా ఉ ంటుందనడానికి మరో నిదర్శనం సోమవారం బార్బడోస్ వేదికగా నమీబియా, ఒమన్ మధ్య జరిగిన మ్యాచ్. గ్రూప్–బిలో ఈ జట్ల మధ్య జరిగిన పోరులో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఒమన్.. 19.4 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. ఖలీద్ కైల్ (39 బంతుల్లో 34, 1 ఫోర్, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో నమీబియా సైతం 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 109 పరుగుల వద్దే ఆగిపోవడంతో మ్యాచ్ 'టై' అయింది. సూపర్ ఓవర్‌లో నమీబియా 21 రన్స్ స్కోరు చేయగా ఒమన్ 10 పరుగులే చేసింది. నమీబియా ఆల్‌రౌండర్, 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' డేవిడ్ వీస్ బంతితో పాటు బ్యాట్‌తోనూ రాణించి ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.

### 'ట్రబుల్'మెన్:

ఒమన్ ఇన్నింగ్స్ తొలి రెండు బంతుల్లో రెండు వికెట్లు. 10 పరుగులకే ముగ్గురు ఔట్. నమీబియా పేసర్ ట్రంపెల్‌మెన్ (4/21) విజృంభణతో ఒమన్ వణికిపోయింది. అతడి ధాటికి ఒమన్ బ్యాటర్లు క్రీజులో నిలవలేక వచ్చినోళ్లు వచ్చినట్టే పెవిలియన్‌కు చేరారు. మధ్య ఓవర్లలో వీస్ (3/28) కూడా రెచ్చిపోవడంతో ఒమన్ కుదేలైంది. ఈ ఇద్దరి ధాటికి ఆ జట్టు బ్యాటర్లలో ఏకంగా ఏడుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.

### ఫ్రైలింక్ పోరాడినా..

స్వల్ప ఛేదనలో నమీబియా సైతం తొలి బంతికే వికెట్ కోల్పోయింది. కానీ ఓపెనర్లు నికోలస్ డేవిన్ (24), జాన్ ఫ్రైలింక్ (48 బంతుల్లో 45, 6 ఫోర్లు) ఆ జట్టును విజయం దిశగా నడిపారు. కానీ కీలక సమయంలో ఒమన్ బౌలర్లు సమిష్టిగా రాణించి నికోలస్‌తో పాటు కెప్టెన్ ఎరాస్మస్ (13), స్మిత్ (8), ఫ్రైలింక్, గ్రీన్ (0) వికెట్ల పడగొట్టి ఆ జట్టుపై ఒత్తిడి పెంచారు. విజయానికి ఆఖరి ఓవర్‌లో నమీబియా 5 పరుగులు చేయకపోవడంతో ఆట సూపర్ ఓవర్‌కు దారి తీసింది.

### సూపర్ సాగిందిలా..

సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన నమీబియా తరఫున డేవిడ్ వీస్.. 4,6,2,1 స్కోరు చేయగా ఎరాస్మస్ 4,4 బాదడంతో ఆ జట్టు 21 పరుగులు చేసింది. కానీ ఒమన్.. 2 వికెట్లు కోల్పోయి 10 పరుగులే చేసింది. వీస్ 2 వికెట్లు పడగొట్టాడు.

### సంక్షిప్త స్కోర్లు:

ఒమన్: 19.4 ఓవర్లలో 109 ఆలౌట్ (ఖలీద్ 34, జీషన్ 22, ట్రంపెల్‌మెన్ 4/21, వీస్ 3/28).
నమీబియా: 20 ఓవర్లలో 109/6 (ఫ్రైలింక్ 45, డేవిన్ 24, మెహ్రాన్ 3/7, అయాన్ 1/12)

# భారత్‌కేనా సౌకర్యాలు?



న్యూయార్క్: టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు కల్పిస్తున్న సౌకర్యాలపై శ్రీలంక, సౌతాఫ్రికా, ఐర్లాండ్ గుర్రుగా ఉన్నాయి. న్యూయార్క్‌లోని నసావు స్టేడియానికి అత్యంత సమీపాన ఉన్న హోటల్‌లో సకల సౌకర్యాలు అనుభవిస్తున్న భారత జట్టుతో పోలిస్తే తాము తిప్పలు పడుతున్నామని ఆ జట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఫ్లోరిడాలో వామప్ మ్యాచ్‌లు ఆడిన శ్రీలంక, ఐర్లాండ్.. న్యూయార్క్‌లో మ్యాచ్‌లు ఆడాల్సి వస్తే వేలాది కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని, తద్వారా ప్రయాణ బడలికలు, లాజిస్టికల్ సవాళ్లను ఎదుర్కుంటున్నామని వాపోతున్నాయి. శ్రీలంక జట్టు గత శుక్రవారం ఫ్లోరిడా నుంచి న్యూయార్క్‌కు ప్రత్యేక విమానంలో రాత్రి 8 గంటలకు చేరాల్సి ఉండగా విమానం ఆలస్యమవడంతో మరుసటి రోజు ఉదయం 5 గంటల దాకా విమానాశ్రయంలోనే వేచి చూడాల్సి వచ్చింది. అంతేగాక లంకేయులు ఉంటున్న హోటల్ గది స్టేడియం నుంచి గంటన్నర సమయం పడుతుండటంతో వారి ప్రాక్టీస్ సెషన్స్‌కు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దక్షిణాఫ్రికా, ఐర్లాండ్ సైతం ఇదే సమస్యలతో సతమతమవుతూ ఐసీసీకి కైంప్లెంట్ చేసినట్టు తెలుస్తోంది.

# విజేతలకు భారీ నజరానా




దుబాయ్: పొట్టి ప్రపంచకప్‌లో విజేతలకు ప్రకటించే నగదు బహుమానాన్ని ఐసీసీ భారీగా పెంచింది. టోర్నీ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఈ ఎడిషన్‌కు 11.25 మిలియన్ యూఎస్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 93.5 కోట్లు) ప్రైజ్ మనీని ప్రకటించింది. టైటిల్ విజేతగా నిలిచిన జట్టుకు ఏకంగా 2.45 మిలియన్ డాలర్లు (రూ. 20.3 కోట్లు), రన్నరప్‌నకు 1.28 మిలియన్ డాలర్లు (రూ. 10.36 కోట్లు) దక్కనున్నట్టు ఐసీసీ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. గత టీ20 వరల్డ్ కప్‌లో (5.6 మిలియన్ డాలర్లు) కంటే ఈసారి రెట్టింపు ప్రైజ్‌మనీ ప్రకటించడం గమనార్హం.

# టీమ్ ఇండియాపై ఐసీసీకి పలు జట్ల ఫిర్యాదు!

జకర్తా పారిస్ ఒలింపిక్స్ సమీపిస్తున్న వేళ మునపటి ఫామ్‌ను అందుకోవడానికి భారత బ్యాడ్మింటన్ స్టార్లకు మరో అవకాశం. మంగళవారం నుంచి జకర్తా వేదికగా ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 టోర్నీ మొదలుకానుంది. ఇటీవలే ముగిసిన సింగపూర్ ఓపెన్‌లో నిరాశపరిచిన భారత షట్లర్లు జకర్తాలో అయినా పుంజుకోవాలని భావిస్తున్నారు. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్–చిరాగ్, సింగిల్స్ విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్, కిడాంబి శ్రీకాంత్, కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్ బరిలో ఉన్నారు. మహిళల సింగిల్స్ విభాగంలో తెలుగమ్మాయి పీవీ సింధు అదృష్టాన్ని పరీక్షించుకోనుండగా సింగపూర్ ఓపెన్‌లో సంచలన విజయాలు నమోదుచేసిన గాయత్రి–త్రిసా ద్వయం, తనీషా–అశ్విని జంట బరిలో నిలిచారు.




# కేదార్ జాదవ్ రిటైర్మెంట్

ముంబై: భారత వెటరన్ ఆటగాడు కేదార్ జాదవ్ అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 39 ఏండ్ల జాదవ్ ఈ మేరకు సోమవారం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించాడు. 'కెరీర్ ఆసాంతం నాకు మద్దతు పలికినవారందరికీ ధన్యవాదాలు' అని ఇన్‌స్టా పోస్టులో రాసుకొచ్చాడు. 2014లో జాతీయ జట్టులోకి అరంగేట్రం చేసిన జాదవ్.. 2020లో భారత్ తరఫున ఆఖరి మ్యాచ్ ఆడాడు. ఆరేండ్ల అంతర్జాతీయ కెరీర్‌లో 73 వన్డేలు ఆడి 52 ఇన్నింగ్స్‌లో 1,389 పరుగులు చేసి 27 వికెట్లు పడగొట్టిన అతడు.. 9 టీ20లలో 122 పరుగులు చేశాడు.



# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్ధాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్ధాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# తెలంగాణ టెట్ ఆన్సర్ 'కీ' విడుదల

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024)కు సంబంధించిన ప్రిలిమినరీ ఆన్సర్ 'కీ' విడుదలైంది. కాగా తెలంగాణ టెట్ పరీక్షలు మే 20న ప్రారంభంకాగా జూన్ 2 వరకు కొనసాగాయి. పరీక్షలు ముగిసిన ఆ మరుసటి రోజే ప్రిలిమినరీ ఆన్సర్ కీతోపాటు రెస్పాన్స్ షీట్స్‌ను కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా ఆన్సర్ కీలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించారు. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఆన్సర్ కీ రూపొందించి, ఫైనల్ ఆన్సర్ కీతోపాటు ఫలితాలను కూడా విడుదల చేయనున్నారు.కాగా ఈసారి జరిగిన టెట్ పరీక్షల్లో పేపర్-1కు 99,958 మంది దరఖాస్తు చేసుకోగా 86.03 శాతం మంది హాజరయ్యారు. ఇక పేపర్-2కి 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 82.58 శాతం మంది హాజరయ్యారు. టెట్ ఫలితాలు జూన్ 12న విడుదల కానున్నాయి.టెట్ పరీక్షకు తెలుగు రాష్ట్రాల్లో యమ డిమాండ్ ఉంటుందనే సంగతి తెలిసిందే. డీఎస్సీ నియామకాల్లో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది. అలాగే ప్రభుత్వ టీచర్ పోస్టుల నియామకాలకు నిర్వహించే టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ) రాసేందుకు టెట్‌లో తప్పనిసరిగా అర్హత సాధించవల్సి ఉంటుంది. అందువల్లనే బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రతీసారి టెట్ పరీక్షలో అధిక స్కోర్ సాధించేందుకు అధిక సంఖ్యలో పోటీపడుతుంటారు.

# ఎన్నికల బరిలో సినీ తారల విక్టరీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, దేశవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల నుండి చాలా మంది ప్రముఖ సినీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. బీజేపీకి చెందిన కంగనా రనౌత్, సురేష్ గోపి విజయానికి చేరువలో ఉన్నారు. ప్రస్తుతం వారు తమ ప్రత్యర్థుల కంటే 74,000 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. మధుర బీజేపీ అభ్యర్థి హేమ మాలిని మధ్యాహ్నం 1 గంట నాటికి 1,89,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో "పవర్ స్టార్" పవన్ కళ్యాణ్ 38,000 ఓట్లకు పైగా ఆధిక్యంలో ఉన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థి కంగనా రనౌత్ పోటీ చేయగా , ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో నటుడు అరుణ్ గోవిల్ , కేరళలోని త్రిసూర్‌లో సురేష్ గోపి కాషాయ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. మరోవైపు పశ్చిమ బెంగాల్‌లోని అసన్‌సోల్‌లో శత్రుఘ్న సిన్హాను టీఎంసీ బరిలోకి దింపింది . ఇతర ప్రముఖ సెలబ్రిటీ అభ్యర్థులు రాధికా శరత్‌కుమార్ (బిజెపి), విరుదునగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. లాకెట్ ఛటర్జీ (బిజెపి, హుగ్లీ), మనోజ్ తివారీ (బిజెపి, ఈశాన్య ఢిల్లీ), రవి కిషన్ (బిజెపి, గోరఖ్‌పూర్), పవన్ సింగ్ (స్వతంత్ర, కరకట్), పవన్ కళ్యాణ్ (జనసేన, పిఠాపురం ), ముఖేష్ (%జూ×వీ%, కొల్లాం), %+% కృష్ణ కుమార్ (బీజేపీ, కొల్లం) పోటీ చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలు 2024 ఈరోజు వెల్లడవుతుండగా, తెలుగు తారలు జనసేన పార్టీ (జేఎస్పీ) అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ పోటీ చేసిన పిఠాపురం, హిందూపూర్ నియోజకవర్గాల్లో అధిక్యంలో దూసుకుపోతున్నారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అధికారంలోకి వస్తుందని శనివారం అనేక ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినప్పటికీ, ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ సగం సీట్లు సాధించి తన మార్కు చాటుకుంటోంది. జూన్ 1న చివరి దశతో ఏడు దశల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల 2024 ఓట్ల లెక్కింపు ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నానికి ట్రెండ్‌లు కనిపించడం ప్రారంభిస్తే, మధ్యాహ్నానికి మాత్రమే స్పష్టమైన చిత్రం అందుబాటులో ఉంటుంది. తుది ఫలితం మంగళవారం అర్ధరాత్రి లేదా బుధవారం ఉదయం ఎన్నికల సంఘం ద్వారా ప్రకటించడం జరుగుతంది.

# యూపీలో బీజేపీకి షాకింగ్ ఫలితాలు

**గతంలో 64 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే కూటమి**

**35 స్థానాల్లో మాత్రమే జయకేతనం దిశగా అడుగులు**

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
ఢిల్లీలో అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ఉత్తరప్రదేశ్ గుండా వెళ్లాలని చెప్పుకుంటారు. ఈ రాష్ట్రంలో అత్యధికంగా 80 సీట్లు ఉన్నాయి. 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఇక్కడ మెరుగైన ఫలితాలను రాబట్టింది. ప్రధాని మోదీ స్వయంగా యూపీలోని వారణాసి నుంచి రెండు సార్లు ఘనవిజయాన్ని నమోదు చేశారు. బీజేపీకి రాజకీయ కేంద్రంగా ఉత్తరప్రదేశ్ ఉంటుంది. రామాలయం వంటి సున్నితమైన అంశాన్ని ఆయుధంగా రాజకీయాలు చేసే ఈ పార్టీకి యూపీ ముఖ్యమైన రాష్ట్రం. ఈ ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు పలుమార్లు రామ మందిర ప్రస్తావన తెచ్చారు. కానీ, ఈ సారి ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన పట్టును కోల్పోతున్నట్టు కనిపిస్తున్నది. ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇండియా కూటమి అనుకున్నదానికంటే అద్భుతమైన ఫలితాలను రాబట్టుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో తొలి రౌండ్‌లో ఇండియా కూటమి.. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ ఒంటరిగా బీజేపీని కట్టడి చేస్తున్నదని అర్థమవుతున్నది. యూపీలో 80 పార్లమెంటు స్థానాల్లో ఫలితాల సరళి ఇలా ఉన్నది. ఎన్నికల సంఘం వెబ్ సైట్ ప్రకారం 80 సీట్లల్లో బీజేపీ 35 స్థానాల్లో, సమాజ్‌వాదీ 34 స్థానాల్లో, కాంగ్రెస్ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. ఇండియా కూటమి 42 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా.. ఎన్డీయే కూటమి 38 సీట్లల్లో ముందంజలో ఉన్నది. అనూహ్యంగా ఇక్కడ బీఎస్పీ ఒక్క సీటులోనూ ఆధిక్యంలో లేదు. కాగా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ కొన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్‌పై వెనుకబడ్డారు. రాహుల్ గాంధీ ఈ సారి అమేథీలో కాకుండా సోనియా గాంధీ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ నుంచి బరిలో నిలిచి లీడ్‌లో ఉన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని అమేథీలో ఓడించి కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన స్మృతి ఇరానీ ప్రస్తుతం ఈ స్థానంలో వెనుకంజలో ఉన్నారు. అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీ లాల్ శర్మ ముందంజలో ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి 64 సీట్లు గెలుచుకుంది. ఇందులో 62 స్థానాలను బీజేపీ గెలిచింది.

# గాంధీనగర్‌లో అమిత్ షా ఘన విజయం

గాంధీనగర్, నేటిధాత్రి :
ఎన్డీఏ కూటమికి తొలి విజయం దక్కింది. గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేస్తున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.
కాగా, కేంద్రంలో ఎన్డీయే మరోసారి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగుతున్నది. ఇప్పటివరకు 297 చోట్ల ఎన్డీఏ కూటమి ఆధిక్యంలో కొనసాగుతుండగా, ఇండియా బ్లాక్ 225 స్థానాల్లో మెజార్టీలో ఉన్నది. ఇప్పటివరకు ఇరు కూటములు ఒక్కో చోట విజయం సాధించారు. మరో 19 సీట్లలో ఇతరులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

# తెలంగాణలో జాతీయ పార్టీలదే హవా..

హైదరాబాద్, నేటిధాత్రి :
తీవ్ర ఉత్కంఠ నడుమ కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంది. అసెంబ్లీ ఎన్నికల పరిణామాలతో అలర్ట్ అయిన పార్టీలు పార్లమెంట్ ఎలక్షన్‌లో డబుల్ డిజిట్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో 10 స్థానాలకు పైగా గెలుపే లక్ష్యంగా పని చేశాయి. కానీ, ఏ పార్టీ కూడా ఈ టార్గెట్‌ను రీచ్ కాలేదు.అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే హవాను కొనసాగించాలని అనుకుంది. 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసింది. బలమైన అభ్యర్థులను ఏరికోరి బరిలో నిలిపింది. కొన్ని స్థానాల్లో గెలుపు అంచనా ముందే వేసినా, మరికొన్నిచోట్ల కష్టపడితే డబుల్ డిజిట్ కచ్చితంగా అందుకోవచ్చని అనుకుంది. ఢిల్లీ నుంచి పార్టీ పెద్దలను పట్టుకొచ్చి విస్తృతంగా ప్రచారం చేసింది. సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ తప్పులను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్ గెలుపు అవసరాన్ని వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసి అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డారు. కానీ, అనుకున్న 14 సీట్ల టార్గెట్‌ని మాత్రం రీచ్ కాలేకపోయింది కాంగ్రెస్.దెబ్బ తిన్న పులి తిరిగి పంజా విసిరితే తట్టుకోలేరంటూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ గురించి తెగ ఊదరగొట్టాయి బీఆర్ఎస్ వర్గాలు. పార్లమెంట్ ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశాయి. 12 సీట్లలో గెలుస్తామని కేసీఆర్ కూడా ధీమాగా చెప్పారు. బస్సు యాత్ర పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏదో తిట్టామన్నట్టుగా బీజేపీపై విమర్శలు చేసి యాత్రను మమ అనిపించారు. చివరకు 12 కాదు కదా, ఘోర పరాజయాన్ని చవి చూశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ షేర్ పెంచుకుంది బీజేపీ. జాతీయ అంశాలే కీలకంగా ఉండే పార్లమెంట్ ఎన్నికల్లోనూ 10-12 సీట్లను టార్గెట్‌గా పెట్టుకుని పని చేసింది. మోదీ, అమిత్ షా, నడ్డా ఇలా జాతీయ నేతలంతా తెలంగాణకు క్యూ కట్టి ప్రచారం చేశారు. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను తిట్టిపోశారు. కానీ, టార్గెట్‌ను మాత్రం అందుకోలేకపోయారు. డబుల్ డిజిట్‌కు తక్కువగానే సీట్లను సాధించారు. కానీ, పెరిగిన ఓట్ షేర్ బీజేపీకి బూస్టప్ అని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా మూడు ప్రధాన పార్టీల డబుల్ డిజిట్ ఆశ నెరవేరలేదు. మరోవైపు తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పోరు హోరాహోరీగా సాగుతోంది. ముఖ్యంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకు, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత ఇద్దరూ బరిలో నిలిచారు. అయితే ఇప్పటి వరకూ జరిగిన కౌంటింగ్లో రెండు సార్లు మాధవీలత అసదుద్దీన్ పై ఆధిక్యలోకి రావడం విశేషం. 12 రౌండు ముగిసే సమయానికి మాధవీలత కంటే అసదుద్దీన్ అధిక్యంలో కొనసాగారు. చివరి వరకు ఫలితం ఉత్కంఠగా సాగింది. ఒకానొక సమయంలో 33వేల ఓట్ల మెజార్టీతో అసదుద్దీన్ కు ఓట్లకు కాస్త దగ్గరగా వచ్చారు మాధవీలత. కానీ చివరి రౌండులో అసదుద్దీన్ విజయం సాధించారు. ఇక అసదుద్దీన్ రాజకీయ నేపథ్యం చూస్తే.. హైదరాబాద్ నియోజకవర్గంలో 1984 నుండి ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు. అసదుద్దీన్ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ వరుసగా 6 సార్లు ఈ స్థానంలో గెలుపొందారు. 1996లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు బీజేపీ తరపున పోటీ చేసి సలావుద్దీన్ చేతిలో 73 వేల ఓట్లతో ఓడిపోయారు. తండ్రి ప్రస్థానం ముగిశాక 2004, 2009, 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించారు అసదుద్దీన్ ఓవైసీ. అయితే బీజేపీ నుంచి భగవంత రావు, బీఆర్ఎస్ నుంచి పుస్తే శ్రీకాంత్, కాంగ్రెస్ నుంచి ఫిరోజ్ ఖాన్ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2024లో ఇదే హైదరాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేశారు. అయితే ఎప్పుడూ లేనంత టఫ్ ఫైట్?ను ఎదుర్కొన్నారు. బీజేపీ తరపున విరించి హాస్పిటల్ మాజీ ఛైర్మన్ మాధవి లత పోటీ చేశారు. చివరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో మాధవీలతపై 2,97,031 ఓట్ల తేడాతో ఘనవిజయం సాధించారు. దీంతో వరుసగా ఐదు సార్లు ఇదే నియోజకవర్గం నుంచి విజయం సాధించిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. మరోవైపు సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం ఖాయమయ్యింది. ఇక్కడ బిజెపి అభ్యర్థి డికె అరుణ విజయం దాదపుగా ఖారారు అయ్యింది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 8 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో ఆయనకు భంగపాటు తప్పేలా లేదు. ఇప్పటి వరకు ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 25,957 ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉండటం గమనార్హం. మొత్తంగా డికె అరుణ జెండా ఎగరేయడం ఖాయం. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఘోర పరాభవం తప్పేలా లేదు. ఒక్కటంటే ఒక్క సీటులో కూడా గెలిచే అవకాశం కనిపించడం లేదు. మెదక్‌లో సైతం బిఆర్ఎస్ వెనకబడి పోయింది. ఈ సీటుపై ఉన్న ఆశలు కూడా గల్లంతయ్యాయి. మొత్తంగా ఇప్పటివరకు బీఆర్ఎస్ పార్టీ బోణి కొట్టలేదనే చెప్పాలి. తాజా ఓట్ల లెక్కింపు ప్రకారం బిజెపి, కాంగ్రెస్ 8 స్థానాల చొప్పున గెలుపుదిశగా ఉన్నాయి. ఎంఐఎం తన హైదరాబాద్ సీటును నిలుపుకోనుంది. ఎగ్జిట్ పోల్ చెప్పినట్లే తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటి కొనసాగుతుంది. మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సెంటర్ నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వెళ్లిపోయారు. దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందున్నారు. దేశంలోనే అత్యధిక ఓటర్లు ఉన్న పార్లమెంట్ స్థానంగా మల్కాజ్ గిరి సీటుకు పేరుంది. ప్రజల తీర్పును స్వాగతిస్తున్నా అని లక్ష్మారెడ్డి మీడియాతో అన్నారు. ఇంకా ఎన్నికల కౌంటింగ్ పూర్తి కాలే కానీ, ఈటల విజయం దాదాపు ఖరారైనట్టే అని ఆ పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సొంత పార్టీ వారు ఏమైనా బిజెపి కి ఓటు వేశారా అని ఆయనను అడిగగా.. లేదు మా పార్టీ వారు మాకే ఓటు వేశారని సమాధానం ఇచ్చారు. పూర్తిగా ఇంకా ఎన్నికల కౌంటింగ్ కాలేదు కానీ బిజెపి ముందంజలో ఉంది అని అన్నారు. మా పార్టీ నాయకుడు సూచన మేరకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. గతంలో ఈ సీటు నుంచి ప్రస్తు సిఎం రేవంత్ ప్రాతినిధ్యం వహించారు.

# భవిష్యత్తుపై ఆశలతో ముందుకు కదులుతాం

హైదరాబాద్, నేటిధాత్రి :
రాజకీయాల్లో గెలుపోటములు సహజమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. 24 ఏళ్ల చరిత్రలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నో ఒడిదుడుకులను చూసిందని తెలిపారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడిందని పేర్కొన్నారు.
ఎంపీ ఎన్నికల ఫలితాలతో నిరాశ చెందాల్సిన పని లేదని బీఆర్ఎస్ కార్యకర్తలకు ధైర్యం నింపారు. లక్షల మంది కార్యకర్తల ఆశీస్సులు, అభిమానంతో తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాలో నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల హామీలు అమలు చేసేలా నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ, తమని తాము సంస్కరించుకుంటూ.. భవిష్యత్తుపై సరికొత్త ఆశలతో, ఆశయాలతో ముందుకు కదులుతామని తెలిపారు.

# సొంత జిల్లాలో సీఎం రేవంత్‌కు ఝలక్

మహబూబ్‌నగర్, నేటిధాత్రి :
సిఎం రేవంత్ రెడ్డికి సొంత జిల్లా ప్రజలు షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అపజయం ఖాయమయ్యింది. ఇక్కడ బిజెపి అభ్యర్థి డికె అరుణ విజయం దాదపుగా ఖారారు అయ్యింది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, బీజేపీ 8 చోట్ల లీడ్‌లో కొనసాగుతున్నది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానంలో ఆయనకు భంగపాటు తప్పేలా లేదు. ఇప్పటి వరకు ఆ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 25,957 ఓట్ల తేడాతో ముందంజలో ఉన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లోనూ మహబూబ్‌నగర్ ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉండటం గమనార్హం. మొత్తంగా డికె అరుణ జెండా ఎగరేయడం ఖాయం.

# రెండు చోట్లా రాహుల్ మార్క్


న్యూఢిల్లీ, నేటిధాత్రి :
దేశంలో సార్వత్రిక ఎన్నికల సరళిని చూస్తుంటే బీజేపీకి అనుకున్న స్థాయిలో మెజారిటీ రాదని స్పష్టమవుతోంది. అయితే అనూహ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను పోటీచేసిన రెండు స్థానాలలోనూ అన్ని రౌండ్లలోనూ స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తున్నారు. రాహుల్ పోటీ చేస్తున్న వయనాడ్ (కేరళ), రాయ్ బరేలీ (యూపీ) లోక్ సభ స్థానాలలో రాహుల్ గాంధీ దూసుకుపోతున్నారు. అధికార పక్షం నేతలు రాహుల్ గాంధీని రాజకీయ పరిణితి లేని నేతగా జమకట్టి పప్పు అంటూ గేలిచేసినా ఇప్పటివరకూ ప్రజల పక్షాన తన గళం వినిపిస్తూ ఎంతో సంయమనం పాటిస్తూ వస్తున్నారు రాహుల్ గాంధీ. పైగా దేశవ్యాప్తంగా రాహుల్ చేపట్టిన జోడో యాత్ర సత్ఫలితాలను ఇస్తోంది. ఈ ఎన్నికలలో తనకు ఎదురే లేదని ఊహించిన ఎన్టీఏ కూడమికి ఇండియా కూటమి అనూహ్య రీతిలో బలం పుంజుకుంది. ప్రధాని మోదీ ప్రతి ఎన్నికల సభలలో చేసిన ప్రసంగాల కన్నా రాహుల్ ప్రసంగాలనే ఎక్కువగా ప్రజలు గమనిస్తున్నారని తెలుస్తోంది. పైగా మోదీ మతం పేరుతో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలను జనం తిప్పికొడుతున్నారు. గత రెండు ఎన్నికలలో మోదీ గెలవడానికి కారణమైన సంక్షేమ పథకాల కన్నా ఎక్కువగా మోదీ ముస్లిం వ్యతిరేక వార్తలకే ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. అదే సమయంలో రాహుల్ గాంధీ మోదీకి తగిన కౌంటర్ ఇస్తూ తన ప్రసంగాలను కొనసాగించారు. అందుకే ముస్లిం ఓటర్ల మనసులు కూడా రాహుల్ గాంధీ గెలుచుకున్నారు. బీజేపీ ప్రతిష్టాత్మకంగా భావించిన వారణాసి నియోజకవర్గంలో స్వయంగా ప్రధానే కొన్ని రౌండ్లలో వెనకబడటం చూస్తుంటే స్పష్టంగా ఇండియా కూటమి ప్రభావం కనిపిస్తోంది. వయనాడ్, రాయ్ బరేలీలో 50 వేలనుంచి లక్ష మెజారిటీతో రాహుల్ గాంధీ గెలుపొందే అవకాశాలు ఈ ఎన్నికలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో తొలి, రెండో విడత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఆశించిన మేర సీట్లు రావని తేలిపోయింది. ఇక దక్షిణాదిన సత్తా చాటాలని ప్రయత్నం చేస్తోంది. ఈ తరుణంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో రాహుల్ చేపట్టిన యాత్రకు ఊహించని రీతిలో ఆదరణ అన్ని వర్గాల నుంచి లభించింది. రాహుల్ గాంధీకి రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుండడంతో బీజేపీ ఆందోళనకు గురవుతోంది. యూట్యూబ్ లో వీక్షకుల పరంగా చూస్తే రికార్డు బద్దలు కొట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి 40 శాతం వీక్షించగా , యూపీ కాంగ్రెస్ కు సంబంధించి 14 శాతం, ఆప్ ను 13 శాతం, రాహుల్ గాంధీని 11 శాతంగా ఉంటే మోదీని కేవలం 9 శాతం మాత్రమే వీక్షించడం విశేషం. ఈ సారి జరిగిన ఎన్నికలలో రాహుల్ ఎంతో హుందాగా ప్రసంగించిన తీరు, జోడో యాత్రతో పెరిగిన ఆత్మవిశ్వాసం వెరసి రాబోయే కాలంలో కాబోయే ప్రధాని రాహుల్ అనడంలో ఎలాంటి సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా కాంగ్రెస్ కూటమి అంచనాలను తలకిందులు చేస్తున్నది. ఎగ్జిట్ పోల్స్.. ఎగ్జాక్ట్ పోల్స్ కాదని తేల్చి చెబుతున్నది.తాము ఎగ్జిట్ పోల్స్ నమ్మబోమని, తమ పీపుల్స్ పోల్ ప్రకారం 295o సీట్లు ఇండియా కూటమి గెలుస్తున్నట్టు తెలిపింది. కానీ, ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఇందుకు భిన్నంగా.. ఎన్డీయే కూటమే భారీ మెజార్టీతో కేంద్రంలో అధికారాన్ని చేపడుతుందని ఊదరగొట్టింది. 400 సీట్లు కాకున్నా.. అందుకు దరిదాపుల్లో ఎన్డీయే కూటమి సీట్లు సాధిస్తుందని నమ్మబలికింది. కానీ, ఎన్నికల ఫలితాల సరళి చూస్తే ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ కూటమి నిజంగానే వారు చెప్పినట్టు అంచనాలను తలకిందులు చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నది. ఇప్పటి వరకు ఎన్డీయే కూటమి 296 స్థానాల్లో ముందంజలో ఉండగా.. ఇండియా కూటమి 226 సీట్లల్లో లీడ్‌లో ఉన్నది. ముందుగా ఊహించినట్టు బీజేపీ ఉత్తరాదిన వెనుకబడింది. యూపీ(80 సీట్లల్లో 43 స్థానాల్లో కూటమి ముందంజ)లో కాంగ్రెస్ కూటమి అనూహ్యంగా పుంజుకోవడంతో బీజేపీ ఖంగుతిన్నది. దక్షిణాదిలో తమిళనాడు(బీజేపీ కూటమి ఒక్క సీటులోనూ లీడ్‌లో లేదు), కేరళ(20 సీట్లల్లో బీజేపీ రెండు సీట్లల్లో మాత్రమే లీడ్‌లో)ల్లో ఇండియా కూటమికి తిరుగే లేకుండా ఫలితాలు కనిపిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్(42 సీట్లల్లో 10 స్థానాల్లో టీఎంసీ 31, కాంగ్రెస్ 1 సీట్లలో లీడ్‌లో ఉన్నది), మహారాష్ట్ర(48 స్థానాల్లో 30కిపైగా సీట్లల్లో కాంగ్రెస్ కూటమి ముందంజ)ల్లో కూటమికి మంచి ఫలితాలు వస్తున్నట్టు తెలుస్తున్నది. ఏపీలో మాత్రం కూటమి బీజేపీకి ఎక్కువ కలిసివచ్చేలా ఉన్నది. ఇక ఎప్పటిలాగే మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ వంటి హిందీ బెల్ట్ రాష్ట్రాల్లో బీజేపీ పట్టు నిలుపుకున్నట్టు ఫలితాల సరళి వెల్లడిస్తున్నది. కాగా, హర్యానాలో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య టఫ్ ఫైట్ ఉన్నది. ఢిల్లీలో మాత్రం ఆప్ పట్టు నిలుపుకోకపోవడంతో బీజేపీ 5 సీట్లల్లో లీడ్‌లో ఉన్నది. ఛత్తీస్‌గడ్(11 సీట్లల్లో 10 సీట్లు), ఒడిశా(21 సీట్లల్లో 18 సీట్లు), జార?ండ్ (14 సీట్లల్లో 9 సీట్లు), హిమాచల్ ప్రదేశ్(4 సీట్లకుగాను 4 సీట్లు)లో బీజేపీ ఎక్కువ సీట్లల్లో ముందంజలో ఉన్నది. బిహార్‌లో ఎన్డీయే కూటమిలోని జేడీయూ మెజార్టీ స్థానాల్లో లీడ్‌లో ఉన్నది.కానీ, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినట్టుగా ఎన్డీయే కూటమి గెలుపు నల్లేరు మీద నడకలా లేదు. కాంగ్రెస్ కూటమి టఫ్ ఫైట్ ఇస్తున్నది. ఆ కూటమి చెబుతున్నట్టుగా 295o సీట్లు గెలుచుకున్నా.. ఆశ్చర్యపోయే పరిస్థితులు లేవు. దీంతో మూడో సారి నరేంద్ర మోదీ ప్రభుత్వం కొలువుదీరుతుందా? లేక మార్పు ఖాయం కానుందా? అనేది ఉత్కంఠగా మారింది.

# లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల తీర్పు అస్పష్టం

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
సార్వత్రిక ఎన్నికల ఫలితాలు క్రమంగా వస్తున్నాయి. అనూహ్యంగా ఎగ్జిట్ పోల్స్‌ను తలదన్నేలా కాంగ్రెస్ కూటమి దూసుకు వచ్చింది. 200 సీట్లను అధిగమించింది. ఆ పార్టీ ఇప్పుడు బలమైన విపక్షంగా అవతరించనుంది. అయితే లోక్‌సభ ఎన్నికల ఫలితాల సరళిని బట్టి అధికారం ఏర్పాటుకు ప్రజలు ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీని అందించలేదు. దీంతో మరోమారు సంకీర్ణం దిశగా భారత్ అడుగులు పడనున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఎన్‌డిఏ పక్షాల సమావేశానికి బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఏర్పాటు చేశారు. చంద్రబాబు తదితరులను ఆహ్వానించారు. ఎన్నికల్లో బిజెపి నేతలు ప్రధాని మోడీ వారణాసి నుంచి, అమిత్ షా గాంధీనగర్ నుంచి మరోమారు విజయం సాధించారు. రాహుల్ గాంధీ వయనాడ్‌తో పాటు, రాయబరేలీలో కూడా ఘన విజయం సాధించారు. కేంద్రమంత్రులు పలువురు విజయం సాధించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి సహా మొత్తం బిజెపి 8 సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఎక్కడా ఒక్కటంటే ఒక్క సీటును కూడా గెలవలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బిజెపికి సీట్లు పెరిగినా..మ్యాజికి ఫిగర్‌కు చేరుకోలేకపోయింది. గతంలో బిజెపికి సంపూర్ణ మెజార్టీ ఇచ్చిన ప్రజలు ఈ దఫా మ్యాజిక్ ఫిగర్ 272కు దూరంగా ఉంచారు. ఎన్‌డిఏ పక్షాలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేలా తీర్పును కట్టబెట్టారు. ఎన్‌డిఏ పక్షాలు ఇప్పుడు కీలక భూమికను పోషించనున్నాయి. ఇందులో ఎపికి చెందిన చంద్రబాబు, బీహార్‌కు చెందిన నితీశ్ కుమార్ కిలకంగా మారారు. వీరు బేషరతుగా మద్దతు ఇస్తేనే ఎన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడనుంది. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఏలోని పార్టీలను దువ్వే ప్రయత్నాలు చేస్తోంది. అదే జరిగితే కాంగ్రెస్ కూడా ప్రభుత్వ ఏర్పాటులో ముందుండే ఛాన్స్ ఉంది. తాజా ఫలితాలను బట్టి ఎన్‌డి పక్షాలకు 296 సీట్లు వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఇండియా కూటమికి 201 సీట్లు, ఇతరులకు 56కు పైగా సీట్లు వచ్చే ఛాన్స్ ఉంది. ఒక్క సీటు గెలిచిన ఎంఐఎం లాంటి వారు కూడా ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కాబోతున్నారు. ఈ క్రమంలో మోడీ నాయకత్వంపై అప్పుడే అనుమానాలు మొదలయ్యాయి. బిజెపితో పాటు, ఎన్‌డిఏ పక్షాల్లోనూ మోడీ పట్ల అంత సానుకూలత కనిపించడం లేదు. బిజెపి తమ ప్రధాని అభ్యర్థిని మార్చుకుంటే తప్ప ఎన్‌డిఏ పక్షాలు మద్దతు తెలిపే అవకాశాలు కనిపించడం లేదు. దేశ భవిష్యత్‌ను నిర్దేశిరచే ఎన్నికల పక్రియ ముగిసింది. ఫలితాలూ వచ్చేశాయి.. కానీ, ఇక్కడే పెద్ద ట్విస్ట్ ఇచ్చారు ఓటర్లు. ఎవరికీ పూర్తిస్థాయి మెజార్టీ ఇవ్వకపోవడంతో.. మళ్లీ సంకీర్ణ సర్కార్ అనివార్యమైంది. దీంతో అసలు చర్చ ఇప్పుడే ప్రారంభమైంది. ఇంతకాలం మోదీ 3.0 సర్కార్ వస్తుందని అంతా అనుకున్నా.. సీన్ రివర్స్ అయ్యింది. ఎగ్జిట్ పోల్స్ మోదీ నామం జపించినా.. అవన్నీ ఉత్తిదే అని తేలింది. 340, 350, 370, 400 ఇలా ఒక్కో ఎగ్జిట్ పోల్ ఒక్కో నెంబర్ ప్రకటించాయి. కానీ.. ఎగ్జాక్ట్ పోల్స్ వచ్చాక గానీ.. అసలు విషయం బయటపడింది. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సంగతి అటుంచితే.. ఎన్డీయే కూటమి మొత్తానికి కలిపి 295 సీట్లు దాటే పరిస్థితి కనిపిస్తలేదు. అదే సమయంలో ఇండియా కూటమి 230 సీట్ల వరకు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ సంగతి ఇలా ఉంచితే.. దేశానికి తదుపరి ప్రధాని ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పదేళ్లు అప్రతీహతంగా దేశాన్ని ఏలిన నరేంద్ర మోదీ.. ఇప్పుడు మరోసారి ఆ పదవిని అధిరోహిస్తారా? లేదా? అనేది సందేహాత్మకంగా మారింది. బీజేపీకి మేజిక్ ఫిగర్ సీట్లు రాకపోవడం, ఎన్డీయే కూటమిలో రెండు, మూడు పార్టీల భాగస్వామ్యం కీలకంగా మారింది. వారు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని ఆమోదిస్తారా? అనే సందేహాలు వ్యక్తమవతుండటంతో.. ఈ ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఎన్డీయే కూటమి 292 స్థానాల్లో మెజార్టీలో కొనసాగుతోంది. దాదాపు ఇవే స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉంది. వీలేతై తగ్గే ఛాన్స్ కూడా ఉంది కానీ.. పెరిగే ఛాన్స్ అయితే లేదు. ఈ కూటమిలో ఇప్పుడు నితీష్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ.. చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కీలక పాత్ర పోషించనున్నాయి. ఎందుకంటే.. బీజేపీ సింగిల్‌గా 242 సీట్లలో మాత్రమే మెజార్టీ సాధించింది. అంటే ఈ పార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడాలంటే ఇంకా 30 సీట్లు కావాల్సి ఉంటుంది. ఇందులో టీడీపీకి 16 సీట్లు, జేడీయూ 12 సీట్లలో గెలుపొందాయి. ఈ రెండూ పార్టీలకు కలిపి 28 సీట్లు ఉన్నాయి. 292లో ఈ రెండు పార్టీలవే 28 స్థానాలు పోతే.. మిగిలిన 264 సీట్లు ఎన్డీయేకి ఉంటాయి. అంటే మేజిక్ ఫిగర్‌కు 8 సీట్లు తక్కువ అనమాట. అందుకే ఈ రెండు పార్టీలు ఇప్పుడు ఎన్డీయే కూటమిలో కీరోల్ పోషించనున్నాయి. వీరికి జనసేన కూడా తోడు కానుంది. అంతేకాకుండా.. ఎన్డీయేలోని మరికొన్ని చిన్నా చితకా పార్టీలు కూడా మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అభ్యంతరం తెలిపే అవకాశం ఉంది. ఇంతకాలం ఎన్‌డిఏ పక్షాలకు పెద్దగా విలువ ఇవ్వని మోదీ నాయకత్వాన్ని వీరు అంత సులువుగా అంగీకరిస్తారా అన్నదే ప్రశ్న. వాస్తవానికి ఎన్డీయే కూటమిలోని చాలా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వంపై అంతర్గతంగా తీవ్ర అసంతృప్తితో ఉంటూ వస్తున్నాయి. కానీ, ప్రజల్లో ఉన్న పాపులారిటీ కారణంగా.. ఆ అసంతృప్తిని బయటకు చెప్పలేకపోవడం, అధికారాన్ని వదులుకోవడం ఇష్టం లేని కారణంగానూ వెల్లడించలేదు. కానీ, ఇప్పుడు పరిస్థితి అలా లేదు. బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాడాలంటే కూటమిలో ప్రతి పార్టీ కీలకం కానుంది. అందుకే.. వారు చెప్పినట్లు బీజేపీ వినాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితులను చూస్తుంటే మాత్రం ఈసారి మోదీ నాయకత్వాన్ని తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కూటమిలోని ఆయా పార్టీలు మోదీ ప్రధాని అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా ప్రధాని పదవిపై ఎప్పటి నుంచో కన్నేసిన.. జేడీయూ నేత నితీష్ కుమార్ ఈ విషయంలో ముందుంటారనే చర్చ నడుస్తోంది. అయనే కాదు.. మిగతా పార్టీలు కూడా మోదీకి బదులుగా మరొకరి పేరును ప్రతిపాదించాలని కోరే ఛాన్స్ ఉంది. ఈ కారణంగానే.. ఇప్పుడు దేశ తదుపరి ప్రధాని ఎవరు అనే సందేహం బలంగా వినిపిస్తోంది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని.. ఎన్డీయే కూటమిలోని మోదీ వ్యతిరేకులంతా ఏకమవుతారా? లేక ఎలాగైతేనేం తమ ప్రభుత్వం ఏర్పడితే చాలు అని మోదీకే జై కొడతారా? అనేది ఆసక్తిగా మారింది. ఈ వ్యవహారం తేలాలంటే ఒకటి రెండ్రోజులు ఎదురు చూడాల్సిందే. మరోవైపు కాంగ్రెస్ కూడా ఎన్‌డిఏ పక్షాలకు గాలం వేసే అవకాశం లేకపోలేదు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చిన తరవాతనే అసలు రాజకీయం మొదలు కానుంది.

# బీఆర్ఎస్ కుటుంబంలో సభ్యుడిని అయినందుకు గర్వంగా ఉంది

హైదరాబాద్, నేటిధాత్రి :
లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పందించారు. తనను నమ్మి నాగర్‌కర్నూలు ఎంపీ టికెట్ కేటాయించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అగ్రనాయకత్వం ఇచ్చిన బాధ్యతను విజయవంతంగా నిర్వహించలేకపోయానన్న నిరాశ కొంత ఉన్నప్పటికీ.. విశాలమైన బీఆర్ఎస్ పార్టీ కుటుంబంలో ఒక సభ్యుడి అయినందుకు గర్వంగా ఉందన్నారు.
లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో వ్యయప్రయాసలకు ఓర్చుకుని.. అధికార పార్టీ ప్రతికూల చర్యలకు లొంగకుండా.. దాడులకు బెదరకుండా పార్టీని నమ్ముకుని తనను జనంలోకి నడిపించిన బీఆర్ఎస్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి మాజీ ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్థన్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా.గువ్వల బాలరాజు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,



ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి అలాగే జెండా మోసిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, సమన్వయకర్తలకు, సోషల్‌మీడియా వారియర్స్‌కు, స్వేరోలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో తనను విశ్వసించి 3,21,343 అమూల్యమైన ఓట్లతో ఆశీర్వదించిన ప్రతి ఓటరుకు పాదాభివందనం తెలిపారు. మీ రుణం తీర్చుకోవడానికి వచ్చే ఏ అవకాశాన్ని వదలనని ప్రమాణం చేశారు. ఇక నాగర్‌కర్నూలు ఎంపీగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి అభినందనలు తెలిపారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999